గోలకొండ పత్రిక

సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ

Regd No. R 93

సంపుటి 19 సంచిక: 148 • • హైదరాబాదు శనివారం 18-6-1966 • • 4 పేజీలు 7 పైసలు

పోలీసుల పత్రిక చందా రేట్లు

వార్షికం	రూ. 27-00
అర్ధ వార్షికం	14-00
త్రైమాసికం	7-00
నెలకొకటి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

* చందాలు మొదటి తేదీన కట్టినచో రసీదు పంపబడును.

ఫ్లాట్ వేలం అమ్మకం

అజంపురా ప్రభుత్వ అర్బన్ హౌసింగ్, సహిత మసీదు ఎదుట గల 800 చ. గజముల ఫ్లాట్ నెం. [illegible] 19-6-1966 ఆదివారం ఉ. 10.00 గంటలకు వేలంలో అమ్మబడును.

కమల్ అండ్ కంపెనీ, అక్షనీర్స్
38-3-640, హరిహర, హైదరాబాద్
(B. A. P.)

హైదరాబాదు జిల్లాకు అదనముగా 10వేల కొత్త టెలిఫోన్ లైన్లు

నాల్గో ప్రణాళికలో ఏర్పాటుకాగలవని జిల్లా మేనేజర్ శ్రీ కె. యల్. రెడ్డి వెల్లడి

హైదరాబాద్, జూన్ 17

హైదరాబాద్ జిల్లా టెలిఫోను విభాగంలో వాల్గో ప్రణాళికలో 10 వేల కొత్త టెలిఫోను లు అదనముగా 5 వేల కొత్త టెలిఫోన్ లైన్‌లు సమర్థవంతముగ బడగలవని నేడిక్కడ జిల్లా మేనేజర్ శ్రీ కె. యల్. రెడ్డి వెల్లడించారు.

నేటి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఈ విస్తరణ కార్యక్రమాలకు, కిరోట్లు వ్యయం కాగలదని ఆయన తెలిపారు. ఈ విస్తరణకార్యాక్రమ జిల్లాలో మొత్తం 35వేల టెలిఫోనులు వుండగలవు.

ప్రస్తుతం టెలిఫోను టారిఫ్ రేట్లను పెంచినందువల్ల ప్రజల ఫోను వాడకం తగ్గించినచో ఉపయోగపడి, తత్ఫలితముగా టెలిఫోనులకు ఆదాయము తగ్గిపోతేనా అని ఒక విలేకరి ప్రశ్నించగా ఆదాయం తగ్గిపోలేదని మేనేజర్ తెలిపారు.

టెలిఫోను వాడకందార్ల సంఖ్య క్రమేణ తగ్గలేదని, ఆదాయం క్రమముగా వృద్ధి అవుతున్నదని, ప్రస్తుతం రేట్లు పెంచినదానికన్నా ఆ హెచ్చింపు పెరుగుదల తెల్లించకలేనివారి ఫోనులను తొలగించడం జరిగిందని శ్రీ కె. యల్. రెడ్డి స్పష్టీకరించారు.

ట్రంక్ టెలిఫోన్ టారిఫ్ రేట్లల్లో కూడా కొంచెం తగ్గించినట్లు, వాటిలో కూడా ట్రంక్ కాల్స్ కూడా తెలుసుకున్నాయని, అందువల్ల దేశంలోని తమ కాల్స్ తగ్గినవి కాత్తవి పెరుగవలసి ఆదాయం పెరుగుతుందని ఆయన తెలిపారు.

సాగర్ ప్రాజెక్టుకు ధనాభావం అడ్డు కాదు

కేంద్రాహార శాఖ సహాయ మంత్రి అభిప్రాయం

విజయపురి, జూన్ 17

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ధనాభావం ఒక ఆటంకం కాదని కేంద్రాహార శాఖ సహాయమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నిన్న ఇక్కడ అన్నారు.

కేంద్ర సహాయ మంత్రి నిన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాక యావత్ దేశమూ లాభపడుతుంది కాబట్టి ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా దేవట్టాలని కూడా శ్రీ పి. గోవిందమీనన్ అభిప్రాయం వెల్లడించారు.

"నాగస్వరం" కార్యక్రమం

న్యూఢిల్లీ, జూన్ 17

జూన్ 18 వ తేదీ శనివారం 8.30 గంటలకు ఆకాశవాణి జాతీయ సంగీత కార్యక్రమ సందర్భంగా శ్రీ దక్షిణామూర్తి పిళ్ళై ఆయన ఇద్దరు కుమారులు శ్రీముత్తు కుమారస్వామి, శ్రీ వైద్యనాథన్ నాగస్వర కచేరి ప్రసారం చేస్తారు. ఆదుకరాలనుండి నాగస్వర వాద్యంలో ప్రత్యేకతనొందిన కుటుంబంలో పుట్టి తమతండ్రి శ్రీ వి. పిళ్ళై వద్ద శిక్షణ పొందిన శ్రీ పిళ్ళై తన తొమ్మిదోయేటనుండి నాగస్వరం అభ్యసించారు.

"జేటి జేటు" శబ్దచిత్రం ప్రసారం

జూన్ 19 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం, "జేటి జేటు" అన్న హిందీ చిత్రం పాటలు శబ్దచిత్రాన్ని. వివిధ భారతి చిత్రధ్వని కార్యక్రమం క్రింద ప్రసారం చేస్తుంది.

యంత్రాల దిగుమతికి పోలండ్‌తో ఒప్పందం

బుడాపెస్టు, జూన్ 17

భారత దేశానికి, ఫ్యాక్టరీపరికరాలు దిగుమతి చేయుటకు వీలుగా ఒప్పందం భారత-పోలండ్ దేశాలమధ్య జరిగింది.

ఫ్యాక్టరీలకు కావలసిన పూర్తి సాధన సంపత్తిని పోలండ్ భారతదేశానికి పంపుటకు ఈ ఒప్పందం దోహదంచేస్తుందని నిన్న విడుదలయిన అధికారిక ప్రకటన వివరిస్తున్నది.

అల్యూమినియం కర్మాగారాలు, ఉక్కు గొట్టాలు తయారుచేసే ఫ్యాక్టరీలు, లోహపరికరాలు కర్మాగారాలు, గ్యాస్ నిలిపిడర్లు తయారుచేసే ఫ్యాక్టరీలు అతిశక్తివంతమైన విద్యుత్సరాలకు ఉపకరించే పరికరాలు తయారు చేసే కర్మాగారాలు దిగుమతిగుటకు అవకాశం ఏర్పడింది.

రెయినర్ విమానాలు ధీకొని ముగ్గురు మృతి

ఇంకాని విమానాశ్రయంపై దుర్ఘటన

అలహాబాద్, జూన్ 17

ఇక్కడి అమ్మైళ్ళమూలగల ఇంకాని విమానాశ్రయంపైన ఈ ఉదయం రెండు రెయినర్ విమానాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురుమరణించారు; ఒకరు గాయపడ్డారు అ. రాణి లోగల ఐ. ఏ. ఎఫ్. పైలట్ శిక్షణ సంస్థకుచెందిన విమానాలివి.

ఇవి ఢీకొన్న వెంటనే గాయాలకు ఒక శిక్షకుడు, ఇద్దరు శిక్షణార్థులు మరణించారు. మరొక పైలట్టు తనిపోయారు. వారొక శిక్షకుని పైనికానువర్తి కొంపోయారు.

ఈ ప్రమాదం 150 నుండి 200 అడుగుల ఎత్తున జరిగింది. తీరిపై విశాల రణ జరుగుతుంది.

ఎన్నికల్లో అభ్యర్థుల్ని నిలుపరాదని కమ్యూనిస్టుపార్టీపై నిషేధం

బ్యూనోస్ ఐర్స్, జూన్ 17

జాతీయ స్థాయిలో జరిగేఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల్ని నిలుపరాదనిని నేడిస్తూ న్యాయమూర్తి బ్యూయూరోర్డై గ్యూస్ నిన్న తీర్పుజారీ చేశారు. జాతీయ రాజకీయ స్థాయిలో కమ్యూనిస్టుపార్టీ చట్టబద్ధమైనస్థాయి తిరిగి లభించనీ ఆయన అన్నారు.

సైనిక చర్యలకు రోదసీవినియోగం

తొలిచర్యగా అమెరికాచే సైనిక వార్తా ప్రసారాని కుపకరించే ఉపగ్రహం ప్రయోగం

కేప్‌కెనడీ, జూన్ 17

అటాస్-3 రాకెట్‌తో అమెరికా నిన్న ఎగిరిన ఉపగ్రహాలను ప్రయోగించింది. ఇందులో నిడు మిలిటరీ సంబంధమైన వార్తాప్రసారాలకు వినియోగపడతాయి.

ఈ ఉపగ్రహాలు ఒకదాని కొకటి 108 మైళ్ల ఎడంగా ఉండి భూమి చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి.

అనుకున్నట్లు ఇవి పరిభ్రమణాన్ని పని చేయటం ప్రారంభించితే అమెరికా పైలాట్‌లమధ్య వార్తా ప్రసారాలకు వినియోగపడతాయి. ఎగిరిన ఉపగ్రహం పరిశోధకుల ఆధ్యాయికి ఉపయోగపడుతుంది

రష్యా విమర్శ

కక్షైనిక ఉపగ్రహాలను ప్రయోగించటాన్ని ప్రపంచ ప్రజ్ఞ కక్షైనిక వార్తా ప్రసార సౌకర్యానికి అమెరికా చేస్తున్న తొలి ప్రయత్నంగా టాస్ వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

అమెరికాలో విడుదలైన ఈ సంస్థ వాఖ్యలో ప్రపంచంలోని అమెరికా సైనిక స్థావరాలన్నిటిని కలిపే వార్తా ప్రసార సౌకర్యాన్ని ఏర్పరుచుటకూ ముఖ్యంగా దక్షిణ వియత్నామ్‌లోని తమ సైనికులతో సంభాషణలు ఏర్పరుచుకొనుటకూ అమెరికా ప్రయత్నించినదని తెలిపింది.

మావో ఆదేశాంపైననే చైనాలో మేధావుల ఏరివేత

హాంగ్ కాంగ్, జూన్ 17

ప్రస్తుతం చైనాలో సాగుతున్న రచయితల మేధావుల ఏరివేత కార్యక్రమం కైనీస్ కమ్యూనిస్టు పార్టీ కైర్మాన్ మావోత్సేతుంగ్ ఆదేశాల మనుసరించి హైదరాబాదులో విముక్తదళం దినపత్రిక నేడు ప్రకటించింది.

పత్రికా వ్యాసాలు అధికారిగావున్న చైనా రచయిత సుంకత్యాళ్ళ దినపత్రిక ఈ విషయాలు తెలుపుతూ కమ్యూనిస్టు సిద్ధాంతాలకు వ్యతిరేకంగా అభివృద్ధి విరోధులైన పూర్జువాలను ఎక్కడికక్కడ ఏరివేయాలని చైర్మన్ మావో ఆదేశాలు జారీచేశారని తెల్లడించినది.

ఇప్పుడు చైనాలో పదాలు తేడాతగా ఈ ఏరివేత కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్నది.

ఉత్తర వీట్నాం దళాంచే 3 అమెరికన్ విమానాల కూల్చివేత

హాంగ్ కాంగ్, జూన్ 17

ఉత్తర వీట్నాం సైనిక దళాలు నిన్న మూడు అమెరికన్ విమానాలను కూలదోసి ఒక విమాన తోడబుట్టి పట్టుకున్నాయి.

ఆ తర్వాత పాకిస్థాన్ ప్రాంతానికి దగ్గరగావున్న సముద్రతీర ప్రాంతంలో ఒక అమెరికన్ కమతో కాల్పు కూలాడు ఈ దళాలు ముందిచేసినట్టు సవైనా వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

ప్రజల్లో ఐక్యత, దృఢనిశ్చయం అత్యావసరం

అప్పుడు మనల్ని ఏ దేశమూ ఓడించలేదని కిందుపరచలేదనీ ప్రధానిప్రబోధం: యు. పి. నరిమాదు ప్రాంతాల్లో పర్యటన

మెహారీ) యు పి.), జూన్ 17

"భారతీయులంతా ఐకమత్యంతోనూ, దృఢనిశ్చయంతోనూ ఉంటే ఏ దేశమూ మనల్ని ఓడించజాలదు, కిందుపరచజాలదు" అని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ అన్నారు.

మన సరిహద్దులో పాకిస్థానులయిన మన జవాన్‌లు సంరక్షిస్తున్నారు. అయితే ఐక్యతమైనదృఢనిశ్చయంతో ఐకమత్యంతో వ్యవహరిస్తే ప్రజల మద్దతు వారికి జాతీయ అని శ్రీమతి ఇందిరా అన్నారు.

మెహారీలో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి మెహారీ తదితర యు పి ఉత్తర సరిహద్దు ప్రాంతాలవట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలనీ అనేక పథకాలు ఈ ప్రాంతాలమీద జాడులు జరిగి ఉన్నాయనీ ఇక్కడ రక్షణ చర్యల్లు పటిష్ఠము కావించవలసిన అవసరం ఉన్నదనీ, ఇక్కడి ప్రజల ప్రత్యేక సమస్యల్ని అవగాహన చేసుకోవటానికి తాను ఈ సరిహద్దు ప్రాంతాలలో, ఈ దుర్భిక్ష ప్రదేశాలలో ఉద్దేశపూర్వకంగా పర్యటనకు వచ్చినట్లు అమె చెప్పారు

అర్థిక పరిస్థితుల్ని గురించి అమె ప్రస్తావిస్తూ దేశవైశాల్య పాధ్యతల కొత్త పోరాటాలు అవసరమనీ తట్టించి పరిచేయవలసిన దేశమూ ప్రగతి కాలదేశరదని అన్నారు. కమమూని తెరిచేలోగా వైశాల్య స్థితి ఉత్పన్నమవదు, కమటోర్పు క్రమంలాలి, వైశాల్య పాధ్యతలకోసం అవసరమైనంతగా మనం కష్టించవలేదు. కొంతకాలం చిరునవ్వుతో కష్టాలను దేశస్తులు సహిస్తే భారత దేశం ప్రగతి పథిస్తుంది అని శ్రీమతి ఇందిరాగాంధి ప్రబోధించారు.

ఇక్కడి నరేంద్ర మహిళా విద్యాలయానికి చెందిన ఒక ఆమంత్రణకు అమె నేడు స్పందించారు. సమాజ ప్రగతికి మహిళా విద్య అత్యావసరమనీ ఇటువంటి విద్యాసంస్థలే ప్రజల పాంథిక ధార్మిక పరిస్థితుల్ని జాగురపరచగలవనీ అమె అభిప్రాయపడ్డారు.

ప్రధాని పెట్ట ఈ పర్యటనలో యు. పి. ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ ఉన్నారు. అమె వారే ద మహిళా విద్యాలయంలో నెహ్రూ స్మృతిసభకు ప్రారంభోత్సవం జరిపింది. మెహారీ కార్యక్రమానంతరం హెలికాప్టర్‌లో ప్రధాని ఉత్తర కాశీకి వెళ్లారు.

దక్షిణ వీట్నాం బౌద్ధుల ఉద్యమం నిశితమైన

ప్రపంచ బౌద్ధ సాంఘిక సంస్థ అధ్యక్షురాలి ప్రకటన

జాంకాక్, జూన్ 17

ప్రపంచ బౌద్ధుల సాంఘిక సంస్థ అధ్యక్షురాలు, ప్రముఖ థాయి కవిత అయిన యు పాండి పూర్వదేశమైన దక్షిణవీట్నాంలోని బౌద్ధులు సాగిస్తున్న ఉద్యమాలకు బౌద్ధ సంఘాన్ని మీరాయించి వ్యవహరిస్తున్నందుకు తీవ్రంగా విచారించింది.

ప్రపంచ బౌద్ధ సాంఘిక సంస్థ కేంద్ర స్థానం జాంకాక్‌లో ఉంది. సింహళంలో ప్రపంచ బౌద్ధ మండలి ఉంది. ఈ రెండు సంస్థలకు దక్షిణ వీట్నాం బౌద్ధ సంస్థ ఒక విజ్ఞప్తి చేస్తూ దక్షిణ వీట్నాంలో అధికారంలోనున్న సైనికాధికారులకు, అమెరికా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమకు సహాయం చేయాలని కోరింది. ఈ విజ్ఞప్తిపై యువరాణి పూన్ విస్తాయి ప్రకటనిస్తూ బౌద్ధులు దక్షిణ వీట్నాంలోపలి రాజకీయాల్లో పాల్గొనడం బౌద్ధ మత విరుద్ధం అన్నది. వారి లో సంబంధాలేయ తగిలిగాలేదు. దక్షిణ వీట్నాం బౌద్ధులు ఇప్పుడు అసలు బౌద్ధులేనా అని అభిప్రాయం అని అమె పేర్కొన్నది

నూతన పాఠశాల స్థాపనకు ప్రమాణాల రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, జూన్ 17

రాష్ట్ర విద్యాశాఖలూ పెరుగుతున్న విద్యా వ్యవహారాల మందర్భంగా కొత్తగా పాఠశాలలు నెలకొల్పడ శేషగుర్తించడం జరిగినప్పుడు ఉపాధ్యాయులు, భవనాలు, సాధారణ సౌకర్యాలు ఉండాలి. ఇతర సౌకర్యాల విషయములో నిర్దిష్ట ప్రమాణాలు పాటించాలనేలా చూడాలని ఇటువంటి ప్రమాణాలు లేని పాఠశాలలు కొత్తగా నెలకొల్పడమంటానూలేదా గుర్తింపు మంజూరు చెయ్యడమంటానూ చూడకుండా కేంద్ర కేంద్రం విదిత రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిపింది. సరియైన ప్రమాణాలు లేని పాఠశాలలు యేర్పాటు కావడంలేదా అటువంటి పాఠశాలకు గుర్తింపు లభించడంవల్ల ప్రస్తుతము ఉన్న విద్యా సంస్థల అభివృద్ధికి ఆటంకమవుతున్న క్రమే విలువమవుతుంది. కనుక ఈ విషయాలను దేశంలో అన్ని పాఠశాలలోనూ గట్టిగా అమలు పరచడం ఎంతయినా అవసరమని కూడా రాష్ట్రాలకు కేంద్రం తెలియచేసింది.

ఈనెల 18, 19 వ తేదీలలోనూ జరుగనున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రుల సమావేశంలో పరిశీలించే ఒక పత్రంలో కొత్తగా స్థాపించే విద్యా సంస్థలు భవనాలు, విద్యాసిబ్బందిలో అయితేనేమి ఇతర సౌకర్యాలు కల్పించడంలో అయితేనేమి స్థానిక ప్రజల సహాయ సహకారాలు ఇతోధికంగా సంపాదించాలని సూచించబడింది.

అవినీతి ఉద్యోగులపై చర్యలు

న్యూఢిల్లీ, జూన్ 17

1955 డిసెంబరులో అనకాపల్లి 8 నెలల కాలంలో కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ కాలూరు వ్యవసాయశాఖలకు చెందిన 17 మంది జూనియర్ ఉద్యోగులపై, ప్రభుత్వ స్థోత్సవంలోపాల్గొనవలసిందిగా కూడా నెలవు పెట్టకుండా గైర్‌హాజరు అయినందుకూ, దుర్నడతకూ, క్రమశిక్షణ తప్పి అవినీతికి పాల్పడ్డారనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ కాలూరు వ్యవసాయశాఖ నేడొక ప్రకటనలో తెలియచేసింది. ఆ ప్రకటనలో యిలా యిలా వుంది: ఆ 17 మందిలో అనుగురిపై ప్రత్యేక చర్యలు గైకొన్నారు. కర్నూలులోని జాతీయ పాడి పరిశోధనా సంస్థలో స్టోయిలీవరు శ్రీ శాంతారామ్ స్టోయిలోని పనులను అవహేళించినందుకు ఆయనను ఉద్యోగంనుంచి అర్జరఫీ చేశారు. జోధ్‌పూర్‌లోని కేంద్ర అనావృష్టిప్రతిరోధక సంస్థలో జూనియర్ ప్లాంటింగ్ అసిస్టెంట్ ప్రభుత్వ రికార్డులను మాయచేసినందుకు ఉద్యోగ నుండి తగ్గించబడింది మరో ముగ్గురి జీతపు స్కేళ్ళు తగ్గించారు

మానవ సంచారానికి వీలుగా చంద్రగోళపుటుపరితలం

సర్వేయరు పంపిన చిత్రాలు సూచిస్తున్నట్లు అమెరికా శాస్త్రవేత్తల ప్రకటన

వాషింగ్టన్, జూన్ 17

అమెరికా చంద్రమండలానికి పంపిన సర్వేయరు పంపిన 10,338 చిత్రాలమీద పరిశీలించిన పిదప చంద్రగోళపు ఉపరితలం గట్టిదేనని తేలిందని సర్వేయరు కార్యక్రమ వైజ్ఞానికులు ప్రతినిధులకు వివరించారు.

జూన్ రెండవ తేదీన సర్వేయరు దిగిన ప్రదేశం కొంతవరకు మెత్తగానే ఉన్నదని, గుట్టలూ, ఎత్తుతేలాండలూ ఆ ప్రదేశంలో ఉన్నాయనీ వివరించారు.

సర్వేయరు చిత్రీకరించిన ప్రాంతములో అడుగుకుండి కొన్ని అడుగుల వరకూ వెడల్పున అగడ్తలున్నట్లు కనబడిందన్నారు.

చిన్నగుళకాల్లు, రాళ్ళు ఉన్నాయనీ, గుళకాల్లు అంగుళములో మూడవవంతు పరిమాణంలో కూడా ఉన్నాయనీ, రాళ్ళు మూడు అడుగుల మందం కలవి కూడా కనుపించాయనీ తెలిపారు.

చంద్రగోళపు ఉపరితలం మీద ధూళిఉన్న మూడవలు కనుపించలేదన్నారు.

వచ్చే రోజుల తర్వాత సర్వేయరు దిగిన ప్రాంతం నూరుఅడుగుల లోతుగా పడ్డుతుందనీ అర్థమవుతుందనీ తెలిపారు అవకాశమున్నదని వివరించారు.

దిగబడిపోకుండా మనిషి చంద్రగోళపు ఉపరితలంమీదనడవడానికి వీలున్నదని కూడా అమెరికా శాస్త్రవేత్తలు తెలిపారు.

చంద్రగోళపు ఉపరితలం కక్షలో ఉన్నదనీ, మనిషి అందులో కూరుకుపోతాడని గత దళ్ళాలాలుగానూ శాస్త్రవేత్తలు భయపడుతున్నది

చంద్రగోళపు ఉపరితలం గట్టిగా వున్నదని కనుక మనిషి నడిచేవీలున్నదనీ జాగ్రత్తగా నిర్మించిన అంతరిక్ష నౌకలమీద దిగగలదని సర్వేయరు ప్రోగ్రాం అధినేత విక్టోబాస్టుబాక్ తెప్పారు.

వరంగల్‌లో జూన్ 24వ ప్రదానికి పౌరసన్మానం

వరంగల్, జూన్ 17

వరంగల్‌కు జూన్ 24వ రానున్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి పౌరసన్మానం చేయాలని వరంగల్ పురపాలకసంఘం నిర్ణయించినది.

అరోజే ప్రధాని బహిరంగసభలో ప్రసంగిస్తారు. అతరువాత కాకతీయ వైద్యకళాశాల ముఖ్యోత్సవాలకు ప్రారంభోత్సవం కూడా చేస్తారు.

సారవాక్ నూతన ముఖ్యమంత్రిగా స్లీ

మలేషియా ప్రధాని నియామకం

కుచింగ్, (సారవాక్), జూన్ 17

సారవాక్ ముఖ్యమంత్రిగా జాటో స్లీ ఫెన్ కలాంగ్ నియామకాన్ని పెంగ్లూ ధాన్లీ నేడు ప్రకటించాడు. జాటోనియామకాన్ని వ్యతిరేకించినందున మలేషియా ప్రధాని టుంకుఅబ్దుల్ రహమాన్ నూతన ముఖ్యమంత్రిగా పెంగ్లూన్లీని నియమించాడు.

సారవాక్ మలేషియా ఫెడరేషన్‌లోని భాగం.

మలేషియా పార్లమెంటు తనపై అవిశ్వాస తీర్మానం ఆమోదించితేనే తాను రాజీనామా చేస్తానని జాటో అన్నాడు.

లాహోర్‌కు అక్టోబరు 4న స్వాతంత్ర్యం

లండన్, జూన్ 17

లాహోర్ దేశం అక్టోబరు 4వ స్వతంత్ర దేశంగా అవతరిస్తుంది. దాని తెలిపారో అనుమానత్వ బాధం ఇవ్వబడుతుంది. ఈ విషయం దేశీయ్యక్షుడు అధికారపూర్వకముగా ప్రకటించబడింది.

చట్టవిరుద్ధ కార్యక్రమ నిరోధానికి ఆర్డినెన్స్

వేర్పాటువాద ఉద్యమాల్ని అణచేందుకు రాష్ట్రపతిచే జారీ: పదేళ్ల దాకా శిక్ష విధింపు అవకాశాలు

న్యూఢిల్లీ, జూన్ 17

చట్టవిరుద్ధ కార్యక్రమాల (నిరోధక) ఆర్డినెన్స్ 1966.ను ఈ వేళ రాష్ట్రపతి జారీచేశారు.

వక్తులు, సంస్థలు జరిపించే చట్టవిరుద్ధ కార్యక్రమాల్ని అణచేందుకు చర్యలు తీసుకోడానికి ఈ ఆర్డినెన్స్ ద్వారా అధికారం లభిస్తుంది.

చట్టవిరుద్ధ కార్యక్రమాలంటే కారకత్వంగలిగిన ఒక ప్రాంతముగాని, కారకత్వయూనియన్ నుండి ఒక రాష్ట్ర ప్రభుత్వంగాని వేర్పాటునకు ప్రయత్నించడం అందుకు పోత్సహిస్తూ ఎవరైనా ప్రచారము చేయడము చట్టవిరుద్ధ కార్యక్రమాలుగా నిర్వచించబడ్డాయి. కక్షుతుకు ప్రయోజనకరంగా ప్రచారంచేయడం, ప్రకారత ప్రాంతానికి సంబంధించి గాని పార్వభౌమాధికారాన్ని సవాలుచేయడము, దేశసమగ్రతను వైతాళికతను భంగపరచడం, చట్టబద్ధముగా ఏర్పాటైన ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించడం మున్నగునవన్నీ కూడా చట్టవిరుద్ధ కార్యక్రమాలుగానే ఆర్డినెన్స్‌ద్వారా స్పష్టపరుచబడ్డాయి.

ఈ కార్యక్రమాలకు పూనుకొనేవారికి ఈ ఆర్డినెన్స్‌ద్వారా పేర్కొనబడిన విధింపబడవచ్చు. ఇటువంటి కార్యక్రమాలకు దోహదపడే వ్యక్తుల్ని కూడా శిక్షింపవచ్చు

ఈఆర్డినెన్స్ ప్రకారం చట్టవిరుద్ధ కార్యక్రమాలలో ఒక సంస్థ పేరైనా పాల్గొంటున్నది తేలితే శిక్షించుటకు ఒక ట్రిబ్యునల్ ఏర్పాటుపుతుంది.

ఆర్డినెన్స్‌లో 17 సెక్షన్ ప్రకారం ఈఆర్డినెన్స్‌కింద జరిపబడే ఏవైనా నిర్ణయాలు ముందుగా కేంద్రము అనుమతితోనే కేంద్రం నియమించిన అధికారి అనుమతితోనే జరపబడాలి. ఈ స్థానిక పోలీసు అధికారి పూర్వక్షుగా ప్రకటించబడింది.

1958 నాటి రాజ్యాంగపు 16 వ సవరణ చట్టం ప్రకారం పూర్వాపరాలన్నీ దేశసార్వభౌమాధికారాన్ని కాపాడేవిధంగా నిర్ణయించబడ్డాయి. కక్షుతుకు ప్రయోజనకరంగా ప్రచారంచేయడం, ప్రకారత ప్రాంతానికి సంబంధించి గాని పార్వభౌమాధికారాన్ని సవాలుచేయడము, దేశసమగ్రతను వైతాళికతను భంగపరచడం, చట్టబద్ధముగా ఏర్పాటైన ప్రభుత్వాన్ని కూలదోయడానికి ప్రయత్నించడం మున్నగునవన్నీ కూడా చట్టవిరుద్ధ కార్యక్రమాలుగానే ఆర్డినెన్స్‌ద్వారా స్పష్టపరుచబడ్డాయి.

ఈ ఆర్డినెన్స్‌ద్వారా వేర్పాటువాదులకు అడ్డుకట్ట పడినట్లయింది. ఇటువంటి కార్యక్రమాలకు దోహదపడే వ్యక్తుల్ని కూడా శిక్షించవచ్చు.

ఈఆర్డినెన్స్ ప్రకారం చట్టవిరుద్ధ కార్యక్రమాలలో ఒక సంస్థ పేరైనా పాల్గొంటున్నది తేలితే శిక్షించుటకు ఒక ట్రిబ్యునల్ ఏర్పాటుపుతుంది.

ఆర్డినెన్స్‌లో 17 సెక్షన్ ప్రకారం ఈఆర్డినెన్స్‌కింద జరిపబడే ఏవైనా నిర్ణయాలు ముందుగా కేంద్రము అనుమతితోనే కేంద్రం నియమించిన అధికారి అనుమతితోనే జరపబడాలి. ఈ స్థానిక పోలీసు అధికారి పూర్వక్షుగా ప్రకటించబడింది.

హర్యానలంలో మార్షల్ లా

హర్యా, జూన్ 17

దక్షిణ వీట్నాంలో సైగాన్‌కు ఉత్తరదిశలోవున్న హర్యానగరం గత మూడు మాసాలనుండి బౌద్ధుల వ్యతిరేక పోరాటం తర్వాత కూడా గత రాత్రి సైగాన్ సైనిక ప్రభుత్వ పక్షమైపోయింది. నేటి ఉదయంనుండి ఈ నగరంలో వెంటనే అమలులోకి వచ్చేలా మార్షల్ లా విధించారు.

గత రాత్రి పారాట్రూపర్లు రిలాలిండా నగర లోకి రాగానే స్థానిక సైనిక దళాలకి చెందిన ఇన్‌ఫ్యాంట్రి డివిజన్ సైనికులు పారాట్రూపర్లను ఎదిరించే నిమిత్తం సైనిక కార్యాలయం చుట్టుముట్టు సర్వసిద్ధంగా వున్నారు.

ఆ తర్వాత నగరంలో గుర్తింపు కార్డులను తనిఖీ చేయడానికి ఇళ్లను సోదరించే విషయంలో పరిశీలించగా వికి స్థానిక సైనిక దళాలు విజయపడినవి.

జాన్సన్-విన్సన్ చర్చలు

వాషింగ్టన్‌లో వచ్చేనెలలో

లండన్, జూన్ 17

అమెరికా అధ్యక్షుడు జాన్సన్, బ్రిటిష్ ప్రధాని హెరాల్డు విల్సన్‌లు వాషింగ్టన్‌లో వచ్చేనెలలో మూడో వారంలో కలిసి ప్రపంచ విషయాలపై చర్చలు జరుపుకొంటారని ఇక్కడ ప్రకటించబడింది అయితే ఈ సమావేశానికి పరిష్కారకేంద్రం ఇంకా నిర్ణయము కాలేదు.

ప్రజాస్వామ్యాన్ని ఖైద్ యూనియన్లు సుస్థిరపరచాలి

స్వల్ప విషయాలకు ఆందోళనలు కూడవని కేంద్ర కార్మికమంత్రి హితవు

న్యూఢిల్లీ, జూన్ 17

అధికోత్పత్తి కాలిం చాలింగా ప్రజాస్వామ్యవర్గానికి ఈరాత్రి ఆకాశవాణి ఢిల్లీ కేంద్రంనుండి ప్రసంగిస్తూ కేంద్ర కార్మికమంత్రి శ్రీ జగజీవన రాం విజ్ఞప్తి చేశారు కార్మికులకు అధిక వేతనాలు కావాలంటే కార్మిక ప్రతినిధులు, యాజమాన్య ప్రతినిధులు, ప్రభుత్వాలూ వచ్చిపోతే సహకారముతో కృషిచేయాలని శ్రీ జగజీవనరాం అన్నారు.

రేడియోయూనియన్ ఉద్యమానికి ప్రధాన కర్తవ్యం దేశములో ప్రజాస్వామ్యం నువ్వవస్థికం చేయడమేనని స్వల్పవిషయాలకు ఆందోళనలు కొన్నిసార్లు ప్రకటించడం వల్ల ప్రజాస్వామ్య వాతావరణం కంగుపడుతుందని రేడియోయూనియన్‌లు తమవ్యవస్థం నిర్వహణలో కూడా ప్రజాస్వామ్య పద్ధతుల్ని పాటించాలని శ్రీ జగజీవనరాం హెచ్చరించారు. కార్మికులు రేడియోయూనియన్లలో కొందరు వ్యక్తుల అభిప్రాయాలు నిర్ణయాలే ఇతరులపై బలవంతపుచేయడం జరుగుతుందని కూడా రేడియోయూనియన్‌లు తమ కార్మిక మంత్రిత్వశాఖ మేనేజిమెంటుపై కోర్టుల్లో దావాలు వేయడం జరుగుతుందని కూడా శ్రీ జగజీవనరాం హెచ్చరించారు.

చూడండి

విశాల హృదయాలు

డా॥ ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి,

రహత్ మహల్

ముషీరాబాద్

ఆటలు: 3.30, 6.00, 9.30

చూడండి

నవరాత్రి

ఐనంత్-హైదరాబాద్

ఆటలు: 2.30, 6.00, 9.30

నవయుగ

16వ సంయుక్త వారం

విశేష తెచ్చిన విజయగాథాధారితం

దిల్ దియా దర్ద్ లియా

(ఈస్ట్‌మన్ కలర్)



రాజ్ దిలీప్ కుమార్, వహీదా రెహమాన్, ప్రాణ్, రెహమాన్, శ్యామ్, సప్రూ, జానీవాకర్.

దర్శకుడు: ఎస్. ఆర్. కార్దార్ సంగీతం: నౌషాద్

నౌరంగ్- హైదరాబాద్

ఆటలు: 2.45, 6.00, 9.30

ప్యారడైజ్- సికింద్రాబాద్

ఆటలు: 3.00, 6.30, 9.30

మరియు విశాఖ్ శారదా గుల్బర్గా బాందేడ్

విజయ రిలీజ్

"అమెరికాలో వ్యోమ పరిశోధన"

మద్రాసులో ప్రదర్శనం

మద్రాసు, జూన్ 17

"అమెరికాలో వ్యోమ పరిశోధన" అన్న ప్రదర్శనకు నిమ్కాన్సిస్ యూనివర్సిటీ ప్రొఫెసరు ఎడ్వర్డ్ పి మైకాలీగాడ్ ఇంజనీరింగు కాలేజీలో నేటి నుండి జరుగుతున్నది. ఇంజనీరింగు కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఎస్. కృష్ణస్వామి పరిశోధన ఆధ్యక్షత వహించారు. ఫొటోలలో ఈ ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది.

ఇందులో రంగుల ఫోటోలు, టెంటు ఫోటోలు, మూనూలు ఫోటోలు ఉన్నాయి. వ్యోమపరిశోధన రంగములో అమెరికా కృషిని ఈ ప్రదర్శన వివరిస్తుంది. ఇందులో ఉపగ్రహాలు, వ్యోమనౌకల నమూనాలు 18 ఉన్నాయి.

ఈ ప్రదర్శనాన్ని జూన్ 18 నుండి జులై 2వ తేదీవరకు రోజూ సాయంత్రం 3 గంటలనుండి 8 గంటలవరకు అందరూ ఉచితంగా చూడవచ్చు.

ఈ ప్రదర్శనాన్ని విజయవాడ దక్షిణాన మరి తొమ్మిది కేంద్రాలలో కూడా ఏర్పాటుచేస్తారు.

చాంద్రమాన వికారి నామ సం॥
జ్యేష్ఠ కృష్ణ అమావాస్య
రా 1-39 రోహిణి ఉ 7-53
వర్జ్యం 10 మొ: 2-32 వరకు
(భారతీయ సౌరమానం: 28-3-1888)
8-8-1888 శనివారము

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 55280

1966 జూన్ 18 శనివారం

ప్రైవేటు పాఠశాలలు: ప్రభుత్వ బాధ్యత

—(*)—

ఈ శతాబ్దంలో క్రమంగా విద్యా బోధన, విద్యా ఆర్జన ఆర్థిక దృష్టితో మాత్రమే జరుగుతున్నాయి. విద్యా అధ్యయనం జిజ్ఞాసకు, మానవ వికాసానికి, పాండిత్యానికి కాకుండా వెంటనే ఆ విద్య సర్టిఫికెట్ల రూపంలో చేతులలో నిలిచి వీలైనంత ఉపాధికి దిక్సూచిగా పరిణమించినది. విద్య కూడా ఉత్పత్తి లెక్కలలో లెక్కించబడుతున్నది.

ఈ అవస్థలో విద్యాబోధన పరిశ్రమయి కూర్చోవడంలో ఆశ్చర్యంలేదు. ఉపాధ్యాయులే విద్యాబోధన వృత్తిని పరిశ్రమగా గుర్తించి తగిన జీతభత్యాలు పెంచాలని కోరుతున్నారు. మిగతా వృత్తులలో పనిచేసే వారికి అన్ని విధాలా వేతనాలు పెరుగుతున్నప్పుడు ఆ కోరికను వీరు ఆ దృష్టితో వ్యక్తంచేయడంలో పొరపాటు ఏమీలేదు. అదికాకుండా విద్యాబోధన అన్ని పరిశ్రమలకు మూలమైన పరిశ్రమ. ఈ పరిశ్రమలో తగిన ప్రతిభావుత్పత్తులు వృద్ధిచేసుకొని జీవిత సంగ్రామంలోకి వ్యక్తులు ప్రవేశిస్తున్నారు.

అలాంటి స్థితిలో ఈ విద్యా పరిశ్రమ తీరుతెన్నులు ఎలా వున్నాయి? వీటి స్థితిగతులు ఆరోగ్యకరంగాను వున్నాయవడంలో సందేహం లేదు. విద్యాబోధన కూడా ప్రస్తుతం ప్రభుత్వ—ప్రయివేటు రంగాలలో ఊపిరి పీలుస్తున్నది. అయితే ఈ ఊపిరి పీల్చడం ఏ అడ్డంకి లేకుండా జరిగితే బాగుండేది కాని కావలసినన్ని ఆటంకాలు వుండడం మూలానే విద్యారంగం విమర్శలకు గురి అవుతున్నది.

ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న పాఠశాలలు, పరిషత్తు అధికారం కిందవున్న విద్యాలయాల గురించి జనసామాన్యములో వున్న అసంతృప్తి ఇంతా అంతా కాదు.

అయితే ప్రస్తుతం శాస్త్రమెరుగుగా మంచి నిర్మాణంతో ఉత్తమ స్థాయిలో విద్యాబోధన జరుగుతున్న విద్యాలయాలు ప్రయివేటు సంస్థల చేతులలోనున్నాయి. ఇందులో క్రైస్తవ మిషనరీల ఆధ్వర్యాన నడిచే విద్యాలయాల స్థాయి ప్రశంసనీయమని జనబాహుళ్యంలోవున్న ఒక అభిప్రాయంపట్ల పెద్దగా వేచీ ఏమీ వుండదు

కాని ఈ మిషనరీ విద్యాలయాలలో విద్యార్థుల నుండి వసూలు చేయబడుతున్న ఫీజులు పరిమితులమీద దాటిపోతూవున్నాయి. ప్రవేశ రుసుము విరాళాల రూపంలో వందల సంఖ్యలో తప్ప కిందికి దిగదు. ఆ తరువాత నెలనెలా ఫీజులు కూడా అధికంగానే వుంటాయి. విద్యాబోధన స్థాయి దృష్ట్యా ఉన్నత మధ్యతరగతి ప్రజలు ఈ విరాళాలు ఎట్లాగో కష్టపడి చెల్లించి పిల్లలను చేరుస్తున్నారు. అంతడబ్బు విద్యార్థుల నుండి రాబట్టిన తరువాత మిషనరీ విద్యాలయాల భవనాలు, విద్యాబోధనస్థాయి ఉత్తమ రీతిలో ఉండడం ఆశ్చర్యానికి తావివ్వదు.

అయితే అదేవిధంగా డబ్బు వసూలుచేస్తున్న ఇతర స్కూలు పేటు ఎయిడెడ్ పాఠశాలలస్థితి ఆ విధంగా మాత్రం వుండడం లేదు. ఈ ప్రయివేటు పాఠశాలలపై కొందరువ్యక్తులపెత్తనం సర్వదా వేలాడుతూవుంటుంది. ఈ పెత్తనదారుల చేతులలో ఆ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయుల భవిష్యత్తు కూడా ఇమిడి వుంటుంది. అక్కడ ఆ సంస్థల వ్యక్తుల మధ్య మంచి సయోధ్యవున్న కాలంలో ఏ పేచీలేకుండా పాఠశాల సక్రమంగా నడిచే అవకాశాలు వుంటాయి. అలాలేని పక్షంలో కార్యకలాపాలే అధికం కాబట్టి ఈ పాఠశాలలు దుస్థితికి లోనైనాయి.

ప్రయివేటు పాఠశాలల నిర్వాహకులు మనస్తత్వాలేమి బట్టి విద్యార్థుల విద్యాబోధన స్థాయికూడా వుంటూ వుంది. ఈ నిర్వాహకులు పెద్ద మొత్తములో విరాళాలు పోగుచేసినా అవిద్యాలయాలలో విద్యాబోధనకు కావలసిన పరికరాలు వుండవు. విజ్ఞాన బోధనకు అవసరమైన ప్రయోగశాలలు కూడా వుండవు. పిల్లలు ఆడుకోడానికి సరియైన స్థలంకూడా వుండదు. చివరికి కొన్ని విద్యాలయాల భవనాలుకూడా మంచి స్థితిలో లేవు.

ఈ పాఠశాలలకు ప్రభుత్వం ధనసహాయం చేస్తున్నది. అధికంగా విరాళాలు వసూలుచేస్తే ఆ సహాయం నిలిపివేస్తారని కూడా అన్నారు. శాలీనులు పవిత్ర విద్యాబోధకు ఫీజు మినహాయింపులన్నీ ఎగరూ అవరణలో పెట్టడంలేదు ఎక్కడికి వెళ్ళినా ఒక ఫీజు వసూలు చేయకేమో కాని మరికొన్ని పెట్టి ధనంద్వారా అత్యధికంగా రాబడుతున్నారు. శ్రీయోగ్యాలలో ఉచిత విద్యాబోధన పథకం నిష్పక్షపాతమై కూర్చుంటుందన్నది తల్లిదండ్రులు తమ సంపాదనలో అధికభాగం పిల్లల చదువుకు వెచ్చించలేక సతమతమవుతున్నారు. ఈ పరిస్థితులలో ప్రభుత్వం ప్రయివేటు పాఠశాలలలో అవకతవకలు జరగకుండా కట్టుదిట్టాలు చేయడం అత్యంతావశ్యకం.

నానాటికి పెరుగుతున్న చైనా శక్తి

తెనిపా నిరాయుధీకరణ సమావేశంలో బ్రిటిషు మంత్రి వివరణ

తెనిపా, జూన్ 17

ప్రపంచ శాంతిరక్షణలో లేక యుద్ధమో నిర్ణయించగల శక్తిని ఈ శతాబ్దపు తృతీయ చతుర్థ భాగాలకి కమ్యూనిస్టుచైనా సంపాదించగలదని బ్రిటిష్ ప్రభుత్వ నిరాయుధీకరణ మంత్రి లార్డు ఛల్ఫాంటే చెప్పారు.

పదిహేడు రాష్ట్రాలు నిరాయుధీకరణ సమావేశంలో ప్రసంగిస్తూ చైనా తన అణ్వాయుధాలు 70 కోట్లని ప్రపంచములో ఏ దేశానికీ లేనంతటి సైన్యము నేడు చైనాకున్నదని; పైగా అది అణ్వస్త్రాలను కూడా సంపాదించుటకు ప్రయత్నిస్తున్నదని చెప్పారు.

ఈ శక్తిని చైనా ఎందుకు వినియోగిస్తుందో చెప్పలేమని తాము భావిస్తే ప్రపంచ నిర్మాణాన్ని కూడా నూర్చగలదని మాత్రం నమ్మకం చెప్పగలమని చెప్పారు.

హాయత్‌నగర్ పంచాయతీ సమితిలో రంగులు వార్నిషుల తయ్యారీ యూనిట్‌కు రాష్ట్ర పరిశ్రమల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి శంకుస్థాపన చేశారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. భోజరెడ్డి అధ్యక్షత వహించారు.

కరీంనగరు జిల్లా పంచాయతీ పరిషత్ ద్వితీయ మహాసభలు

వేములవాడలో డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్యచే ప్రారంభం

వేములవాడ, జూన్ 17

కరీంనగర్ జిల్లా పంచాయతీపరిషత్ ద్వితీయ మహాసభ మొదటి సమావేశము జూన్ 11న వేములవాడ పంచాయతీ సమితి సభా మండపములో హుజూరాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ఇ. జగన్నాథరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశములో చిత్తు తీర్మానాలపై చర్చించారు. ఆరంభములో కరీంనగర్ జిల్లా పంచాయత్ పరిషత్తు అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు ఈ మహాసభలో పంచాయతీరాజ్‌కు సంబంధించిన ప్రస్తుత సమస్యలను ప్రతిపాదించారు.

వేములవాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వై. హనుమంతరావు, హుస్నాబాద్ పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ముకుందరెడ్డి, మంథని పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. శివరావు, సిరిసిల్ల పంచాయతీసమితి అధ్యక్షులు శ్రీ ఎ. రాజారెడ్డి, శ్రీ లక్ష్మారెడ్డి (మల్కాపూర్), శ్రీ భగవాన్ రావు మరియు శ్రీ కె. ఆనంద రావు చిత్తు తీర్మానములపై తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు.

జూన్ 12వ తేదీన వేములవాడ పంచాయతీసమితి సభా మండపములో పొద్దున 11 గంటలకు ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. వెంకటరావు అధ్యక్షతన మహాసభ ప్రారంభము జరిగింది.

కరీంనగరుజిల్లా పంచాయతీపరిషత్ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు స్వాగతోపన్యాసము చేస్తూ కరీంనగర్ జిల్లా పంచాయతీరాజ్ పరిషత్ గురించి వివరించారు.

కరీంనగర్ జిల్లాలో ఒక జిల్లా పరిషత్తు, 14 పంచాయతీ సమితులు మరియు 680 గ్రామ పంచాయతీలు ఉన్నవి. జిల్లాలో 8 గ్రామ పంచాయతీలలో మహిళలు సర్పంచులుగా యెన్నుకోబడ్డారు. జిల్లాలో 1964-65లో 178 పంచాయతీలలో 100 % వసూలు కాగా 1965-66లో 204 పంచాయతీలు 100 % వసూలు చేసినవి అన్నిటికన్న ఎక్కువ మెట్పల్లి పంచాయతీసమితిలోని 60 గ్రామ పంచాయతీలలో 45 గ్రామ పంచాయతీల మొత్తము డిమాండ్ రూ. 2,14,546 19లో రు.1,65,951.87 వసూలు, శాతము 77 % మొత్తం జిల్లాలోని పంచాయతీల వసూల డిమాండు రూ. 21,70,975.65 కు గాను రూ. 9,82 742 18 వసూలు చేయబడినవి. అనగా 45 % వసూలు అయినవి అని చెప్పారు.

పంచాయతీరాజ్ అమాత్యులు డా॥ ఎం. ఎస్. లక్ష్మీనర్సయ్య, ఈ మహాసభకు ప్రారంభోత్సవము చేస్తూ సర్పంచులు, పంచాయతీ రాజ్యాధికారులు మరియు తమ కర్తవ్యములు గురించి తెలుసుకొనడము యెంతైనా మంచి, ఇలాంటి మహాసభలు లాభదాయకముగా ఉంటవి గ్రామాలలో మంచినీటి సరఫరా చేయుటకు ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయండి. దీనికొరకు ప్రజల విరాళాలుకూడా ఇవ్వవలసిన అవసరం లేదు. ప్రజల జీవిత అవసరాలు పూర్తి కావడమే రామరాజ్యము స్థాపించుట అవుతుంది. రామరాజ్యం పంచాయతీ రాజ్యము ద్వారానే రాగలుగుతుంది మన దేశము వ్యవసాయ దేశము కాని విదేశాలనుండి ధాన్యము తెప్పించుకొనవలసిన మనకు లోటనియము. పుక్కటిల్లున్న పంటకు కరీంనగరంజిల్లా యావద్దేశములో పేరు పొందినదని అన్నారు.

శ్రీ కె. కె. గోపాలరావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీల కార్యకలాపాలు సరైన పద్ధతిలో జరుగక పోతే పంచాయతీ సమితి మరియు జిల్లా పరిషత్‌లో కూడా సక్రమముగా పని జరగటానికి వీలు ఉండదు. గ్రామ పంచాయతీలలో సక్రమముగా పని జరగటము లేదంటే దీనికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు లేక పోవడము ముఖ్యకారణము ప్రస్తుతము ఆర్థిక పరిస్థితులు బాగుగ లేవు కనుక గ్రామ పేనకులకే ఆ అధికారము అప్పగించడము ముచిదని అన్నారు.

తర్వాత కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టడము జరిగింది తీర్మానాలపై అభిప్రాయము ప్రకటిస్తూ ఇప్పుడే పంచాయతీ సంస్థలలో ఉద్యోగుల సంఖ్య కాలా పెరిగింది. ఇంకా కొత్త ఉద్యోగాలను సర్దాటు చేయడము అయా సంస్థలపై ఒక భారము కాగలదనీ, గ్రామ పేనకులకే ఎగ్జిక్యూటివ్ అధికారాలు ఇవ్వవలయునని శ్రీ ఎం. రాజగోపాలరెడ్డి (ఎం. ఎల్. ఎ) మాట్లాడారు.

గంగాధర పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ బి. తిరుపతిరావు సర్పంచుల ఎన్నిక వరకే వయోజన ఓటింగు పద్ధతి అరుగ వచ్చునని తెలియజేశారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, మన దేశములో ప్రజాస్వామ్యము పూర్తిగా సుస్థిరత్వము పొందలేదు కనుక గ్రామ పంచాయతీలలో ఆ అధికారము అప్పగించుటకు సమయము కాదని అన్నారు.

జూన్ 12వ తేదీన వరంగల్ కరీంనగర్ జిల్లా పంచాయతీ పరిషత్ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు అధ్యక్షతన రెండవ సమావేశము జరిగింది. ఈ సమావేశములో తీర్మానములపై చర్చలు జరిగినవి.

హుస్నాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ముకుందరెడ్డి పంచాయతీరాజ్ సంస్థలఎన్నికలువయోజన ఓటింగు పద్ధతిపై జరగాలని చెప్పారు.

పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. వెంకటరావు గారు కూడ గ్రామ పేనకులకే ఎగ్జిక్యూటివ్ అధికారము ఇవ్వాలి కోరారు.

కరీంనగర్ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారావు రెవిన్యూఆదాయముకూడ పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించాలని కోరారు. శ్రీయుతులు జి. జగన్నాథరెడ్డి (మల్కాపూర్), కె. ఆనందరావు, గంగం వెంకటరెడ్డి, నారాయణరావు, భగవాన్ రావు ఈ సమావేశములో ప్రసంగించారు.

జూన్ 12వ తేదీన వరంగల్ కరీంనగర్ జిల్లా పంచాయతీ పరిషత్ అధ్యక్షులు శ్రీ డి. హనుమంతరావు అధ్యక్షతన రెండవ సమావేశము జరిగింది. ఈ సమావేశములో తీర్మానములపై చర్చలు జరిగినవి.

హుస్నాబాద్ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ ముకుందరెడ్డి పంచాయతీరాజ్ సంస్థలఎన్నికలువయోజన ఓటింగు పద్ధతిపై జరగాలని తీర్మానించవైనది.

(సాగర్ న్యూస్)

సాహిత్య రంగంలో పోతుకూచి

— ఉషశ్రీ

పుష్కరం క్రితంమాట.

ఇంకాపైమాటే ..

1952 ... అంటే 14 సంవత్సరాల క్రితం.... అప్పుడు హైదరాబాద్‌లో సాహిత్య కార్యక్రమాలు కొంచెము పెనుకబడుతుండడం వల్ల నయితేనేం పైగా కొత్తగా రచనలు సాగించే వారికి ఒక ఆశాలాంధ్రివేదిక, ఒక ప్రోత్సాహవాక్యమూ లభిస్తూ ఉండకపోవడం వల్లనయితేనేం ఒక కొత్త సాహిత్యసంస్థ వెలియడం అవసరంగా భావించారు అంతా. భావించేవారి సంఖ్య పెరుగుతువ్నా చానికి దూరకల్పనదేవి ఆనందమ్మకు ఒక స్థానం కల్పించడానికి ఎవరూ సడుంకట్టలేదు అప్పటికే రాజధాని నగరంలో నలుగురికీ పరిచయము కల్పించుకొని, రచనా వ్యాసంగము సాగిస్తూ ఆంధ్రీ సచిత్ర వారపత్రిక నిర్వహించిన ప్రథమ నవలల పోటీలో "ఉదయ కిరణాలు" నవలకు ప్రథమ బహుమతి పొందిన పోతుకూచి సాంబశివరావు ఈ ఉద్యమాన్ని ఆరంభించారు. అటు తెలంగాణా రచయితల సంఘంలోని పెద్దలనూ, ఇతురచనా రంగంలో శాలువ నడుస్తున్న యువకులను కూడగట్టుకొని నవ్య సాహితి సమితిని నెలకొల్పారు. నెలకొల్పింది మొదలు చేటివరకూ పర్యవేక్షణంగానో పరోక్షంగానో తానే దాని నిర్వహణ బాధ్యత అంతా వహిస్తూ నెలనెలా రచయితల సమావేశాలూ, గోష్ఠులూ నడిపిస్తున్నారు. ఈ సమావేశాలూ, గోష్ఠులూ ఎందరో యువ రచయితలకు చక్కని అవకాశాలు కల్పించాయి. వారి వారి రచనలు చదివించడానికీ, ఆ రచనలపై అభివిశేషవరులఅభిప్రాయాలు గ్రహించి కొత్తదారులు తొక్కడానికీ అవకాశ మిచ్చాయి. ఇందులోపాటే నవ్యసాహితీ సమితి పక్షాన ఒక సమూహార పత్రిక, కొన్ని పుస్తకాలూ ప్రచురించి నవ్య సాహితి సమితికి దేశవ్యాప్తంగా ప్రతినిధులను ఏర్పరచి దాని అభివృద్ధికి ఒకవంక కృషిచేస్తూనే మరొకవంకను నెలకొల్పారు.

దీనిపేరు ఆంధ్రీ విశ్వసాహితి. తెలుగు సాహిత్యం ఎంత సుసంపన్నమయినదో, దాని వైశిష్ట్యం, వైలక్షణ్యాలేమిటో ఇతర ప్రాంతీయులకు ఇతర భాషాభాషులకు తెలియజేయడానికి చెప్పుకోదగిన కృషి యేమీ జరగలేదు. దానిఅవసరం ఎంత ఉందో గుర్తించి పెద్దల మీద గంభీరముగా పలికే వారెవరూ ఆకృషికి పూనుకున్న వారయ్యారుకాదు. అందుకు పడుచువాడు పోతుకూచి తేలియలేకూ విడిపోయిందూ మన సాహిత్యసంపదను అందరికీ యథాశక్తి తద్వారా మన ప్రతిష్ఠను పలుతోట్ల వ్యాపింపజేయడానికి అమరుగా ఇంగ్లీషులో ఒక పత్రిక వెలువరించి దాని లో తెలుగుసాహితీ సంస్కృతులను గురించి ప్రముఖుల రచనలు ప్రచురిస్తూ విశిష్టమయిన సేవచేస్తున్నాడు. అటు నవ్య సాహితీసమితి, ఇటుఆంధ్రీవిశ్వసాహితి రెండింటినీ నిర్వహిస్తూనే మరెన్నో బృహత్తర కార్యక్రమాలు తలపెట్టి అమోఘంగా నిర్వహించి పరిమంది చేత పెళాషనిపించుకున్నారు. అందులో ముఖ్యమయినవి అఖిల భారత తెలుగు రచయితల మహాసభలు. ఈ మహాసభలను తొలుత హైదరాబాద్‌లో తరువాత రాజమహేంద్రవరంలో, అనంతరం తిరుపతిలో మహావైభవముగా పదిపించి, ఆయా రంగాలలో ప్రముఖులందరి మన్ననలూ పొందారు. ఆ మహాసభలలో వివిధ ప్రాంతాల రచయితలకు పరస్పరం కలుసుకొని పంచుకొని, ఒకరిభావాలొకరు వివరించుకునే అవకాశాలు కల్పించి వారి అందరి అభినందనలూ అందుకున్నాడు.

ఇన్నిటిని మించి చెప్పుకోదగింది. కృష్ణదేవరాయాంధ్రీ భాషా నిలయ పక్షోత్సవాల నిర్వహణ. ప్రత్యేకం అవక్షోత్సవ నిర్వహణకే భాషానిలయ కార్యదర్శిత్వ భారంవహించి, రాజధాని నగరంలోని సర్వ రంగాల ప్రముఖుల సహకారం సాధించి ఆ ఉత్సవాలను ఉచ్చస్థాయిగా నడిపించిన ఖ్యాతి దక్కించుకున్నాడు. ఇన్ని బృహత్కార్యాలను నిర్వహిస్తూ తనరచనావ్యాసంగము పెంపొందించుకుంటూ, నాట్యకళ సమాయ సంపాదకుడుగా అనేక ఇతర సంస్థల కార్యకలాపాలలో పాల్గొంటూ రాజధాని నగరములో విద్యావేత్తలు తలపెట్టే ప్రతి సత్కార్యక్రమానికీ పడుచువాడు పోతుకూచి. ప్రజా సేవ, సాహిత్య వ్యవసాయ జీవయాత్రగల పోతుకూచిని ఈ సందర్భంలో అభినందిస్తున్నాను.

కరువు నివారణకు ప్రణాళికా శాఖ సూచనలు

హైదరాబాద్, జూన్ 17

ఆంధ్రలో కరువుకు గురయ్యే ప్రాంతాలను అభివృద్ధి చేయడము నుండి రక్షించుటకు, 157 కోట్ల రూపాయల ఖర్చుతో రాష్ట్ర ప్రణాళికాశాఖ ఒక పథకాన్ని తయారుచేసింది.

కరువు పరిస్థితులను చర్చించుటకు తిరుపతిలో 19వ తేదీన జరుగనున్న సమావేశములో దీనిని తయారు చేశారు.

రాయలసీమలో కరువు నివారణ చర్యలు మాత్రం వివరంగా ఈ నివేదికలో పొందుపరచారు.

గంగాధర పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ వి. తిరుపతిరావు సర్పంచుల ఎన్నిక వరకే వయోజన ఓటింగు పద్ధతి అరుగ వచ్చునని తెలియజేశారు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (ఎం. ఎల్. ఎ.) మాట్లాడుతూ, మన దేశములో ప్రజాస్వామ్యము పూర్తిగా సుస్థిరత్వము పొందలేదు కనుక గ్రామ పంచాయతీలలో కార్యనిర్వాహకాధికారులుగా గ్రామ పేనకులకు అధికారము ఇచ్చి జారీకి ప్రైరింగు గూడా ఇవ్వాలని, వస్తువుల దిగుమతి కొరకు రిలీజ్ ఆఫీసర్ల నియామకము చేయాలని మరియు సర్వంచులను వయోజన ఓటింగు పద్ధతిపై ఎన్నుకోవాలని పంచాయతీ సమితి అధ్యక్షులు పంచుల ద్వారా మరియు జిల్లాపరిషత్ అధ్యక్షులు, సర్వంచులు మరియు పంచాయతీ సమితి అధ్యక్షులతో ఎన్నుకోవాలని తీర్మానించవైనది.

(సాగర్ న్యూస్)

విజయవాడ అగ్ని బాధితులకు చౌకలో సిమెంటు రేకులు

హైదరాబాద్, జూన్ 17

ఇటీవల విజయవాడలో అగ్నిప్రమాదాలకు లోనయిన కుటుంబాలకు వారి ఇళ్ళపైకప్పులకోసం హైదరాబాద్ అసెస్టాస్ సీట్స్ కంపెనీ తగ్గింపు ధరలో సిమెంటురేకులను సరఫరా చేయవలసిందిగా అంగీకరించినది. ఈ అగ్నిప్రమాద బాధితులకు అవసరమున్నంత మేరకు ఒక్కొక్క లక్షల చదరపు అడుగుల సిమెంటు రేకులను ఒక్క లక్ష రూపాయలకు మాత్రమే ఇస్తారు. అసలు ఖరీదు రూ. 3.5 లక్షలు.

రూ. 12 కోట్లకు పైగా టెలిఫోన్ పరికరాల కంపెనీ అమ్మకాలు

1966-67 లో రూ. 90 లక్షల విలువదేవే టెలిఫోను సామగ్రి ఎగుమతి

న్యూఢిల్లీ, జూన్ 17

బెంగ్లూరులో ప్రభుత్వ నిర్వహణ కింద ఉన్న భారతీయ టెలిఫోన్ పరిశ్రమల లిమిటెడ్ కంపెనీ అమ్మకాలు 1965-66లో రూ. 12 కోట్లకు చేరాయి. ఇంతకు ముందు సంవత్సరము ఈ కంపెనీ 1965-66 లో సింహళం, నేపాల్, సింగపూర్, మలేషియా నుంచి కొన్ని ఇతర దేశాలనుంచీ రూ. 61 లక్షల విలువల మేరకు ఆర్డర్లు వచ్చాయి. మలేషియా సింగపూర్, బర్మా, పోలాండ్, నిగ్రీసు, నిక్కీకు, ఉగాండా, సిరియా, సింహళం, రష్యా, బెల్జియమ్, ఇరాన్, న్యూజిలాండ్, నేపాల్, థాయ్‌లాండ్, అఫ్‌గనిస్తాన్ కలిపి కొన్ని ఇతర దేశాలకూ రూ. 9.85 లక్షల విలువదేవే టెలిఫోన్ సామగ్రిని ఎగుమతిఅయ్యాయి. 1966-67లో ఈ సంవత్సరపు రూ. 90 లక్షల విలువ మేరకు పెరుగగలదని ఆశించ బడుతోంది.

రంగజన

కమలానెహ్రూ గర్ల్స్ పాలిటెక్నిక్ హైద్రాబాద్

పాత విద్యార్థులకు సూచన

28-6-1966 న ప్రధానిచే జరుపబడుతున్న పాలిటెక్నిక్ రజత ప్రారంభోత్సవానికి హాజరు కాదలచిన పాతవిద్యార్థులు ఆహ్వానముల నేరకరణకై 21.6.66 లోపు ప్రిన్సిపాల్‌తో సంప్రదించగలరు.

సం॥ ప్రిన్సిపాల్

ప్రకటన

ప్రతిసెం॥ ప్రీమియం రు. 25 50, 100, 200, మరియు 250 జరుపబడే రు. 500, 1000, 2500, 5000, 10,000 విలువలుగల కొత్త చిట్టీలు ప్రారంభించుచున్నామని తెల్పుటకు సంతసించుచున్నాము.

ఉ॥ 8-00 నుండి మధ్యాహ్నం 12-00 మధ్య సంప్రదించండి.

యూనివర్సల్ చిట్ ఫండ్స్ (లిమిటెడ్)

4-1-566, టూప్ బజార్, హైదరాబాద్

(BAP)

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

అసిస్టెంట్ డైరెక్టర్ కార్యాలయం (ఎంప్లాయిమెంట్ పథకాలు)
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్

టెండర్ నోటీస్

అన్ని రకముల గోడుగుల భాగములు, రిబ్స్, రన్నర్స్, బాకెట్, చాందా, బాడర్స్ మొదలగు అన్ని పైభాగములు సరఫరా చేయుటకు దూప్లికేట్‌లో సీలు టెండర్లు అసిస్టెంట్ డైరెక్టర్ (ఇన్) కార్యాలయం, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్‌కు 25-6-66 సాయం 3-0 గంటల వరకు అందజేయవలెను మరియు అట్టి బాటిని పై వారి కార్యాలయంలో అదేరోజు సాయం 3-30 కు తెరువబడును.

గోడుగుల విడిభాగములు చూపే వివరణాత్మకమైన స్పెసిఫికేషన్లు టెండర్ షెడ్యూల్స్ కావలసిన పరిమాణం కొనుగోలు నిబంధన మొదలగునవి రిజిస్ట్రేషన్ పైన దిగువపంతకం చేసినవారికి పంపబడుతుంది. టెండర్ షెడ్యూల్ కై రు. 2/- స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేక దాని బ్రాంచీలు, లేక ప్రభుత్వ ట్రెజరీలు మరియు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో దిగువ అకౌంటు పద్దుల కింద చెల్లించవలెను.

"XXX ఇండస్ట్రీస్ (ఎ) ఇండస్ట్రీస్, ఎంప్లాయిమెంటు పథకము టెండర్ షెడ్యూలు ఫీరీదు."

ఒరిజినల్ చలాన్ రసీదు టెండర్ డాక్యుమెంట్లతోబాటు పంపితే రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపబడును.

టెండర్ల నోటు తప్పనిసరిగా సమూనాలు పంపవలెను.

సం/- (ఎస్. అబ్దుల్లా)
అసిస్టెంట్ డైరెక్టర్,
(ఎంప్లాయిమెంట్ పథకాలు)

జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

రామంతాపూర్, హైదరాబాద్-18 (ఆం. ప్ర)

సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజినీరింగ్ కళాశాల, డిప్లొమా కోర్సుల మొదటి సంవత్సరానికి 1966-67కు దరఖాస్తులు కోరబడుతున్నవి. నిర్ణీత దరఖాస్తుఫారములు, ప్రాస్పెక్టసులు ప్రిన్సిపాల్‌కు రు. 2.00 వ్యక్తిగతంగా వారి చేత మనియార్డరుద్వారా రు. 2.25 లు చెల్లించి ఆఫీసు వేళలో పొందవచ్చును. (పోస్టల్ ఆర్డర్లు, స్టాంపులు అంగీకరించబడవు)

ప్రవేశానికి యోగ్యతలు:

మెట్రిక్యులేషన్ లేక గణితం ఐచ్ఛికంతో హైస్కూల్ ఎస్. ఎస్. సి. లేక హైస్కూల్ ఎస్. ఎస్. సి. (టెక్నికల్) లేక సమానమైన పరీక్షప్యాసయి మరియు గణితములో (ఐచ్ఛికం, సామాన్య) పైన్సు, పోషల్ స్టడీస్‌లో దిగువ సుబాహరించిన కనీస శాతం మార్కులు కలిగియుండవలెను.

(1) షెడ్యూల్డు జాతులు/షెడ్యూల్డు తరగతుల అభ్యర్థులకు 35%
(2) ఇతర అభ్యర్థులకు 45%

అవసరమైన సర్టిఫికెట్లతో విద్యార్థులలో పొందబడిన మార్కుల యోగ్యతల బాహాటం చేసుకొని ప్రవేశం వుండును.

ప్రవేశానికి అభ్యర్థుల ఎంపిక చేయబడుటలో పై పేర్కొనబడి కోర్సులకింద ఇంజినీరింగ్ సర్టిఫికెట్లతో ఎస్. ఎస్. ఎల్. సి. (టెక్నికల్) లేక హైస్కూల్ ఎస్. ఎస్. సి. (టెక్నికల్) లేక ఇంజినీరింగ్ సర్టిఫికెట్లతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పరీక్ష ప్యాసయిన అభ్యర్థులకు కొంత తెయిటేజ్ గలదు.

వయఃపరిమితి:

1-7-66 కు అభ్యర్థులు 15 సం. నిండియు 21 సం॥లోపు వయస్సు కలిగి యుండవలెను. షెడ్యూల్డు జాతులు/షెడ్యూల్డు తరగతుల అభ్యర్థుల విషయములో 3 సం॥ గరిష్ఠ వయఃపరిమితి సడలింపుగలదు.

అభ్యర్థులు తెలంగాణ నివాసులై వుండి హైదరాబాద్ జిల్లా లేక హైదరాబాద్, సికింద్రాబాద్ నగరముల నివాసులై ఎస్. ఎల్. సి. ఎం. ఎల్. సి. లేక హైదరాబాద్ జిల్లా తహసిల్దార్ వారి నివాసపు సర్టిఫికెట్ పొంది వుండవలెను.

నిర్ణీతఫారములో దరఖాస్తులు, రిజిస్ట్రేషన్ రుసుము రు. 4/- తో 30-6-66 సా॥ 4.00 గం. వరకు కార్యాలయానికి అందజేయవలెను.

ప్రిన్సిపాల్,
జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్



హైదరాబాదు

ఆదివారం జూన్ 19

ఉ॥ 6.00 వందే మాతరము కార్యక్రమ వివరణ, 6.10 భక్తి రంజని, 6.40 ఆం॥వా., 6.45 సూక్తిముక్తావళి, 6.50 వాద్య సంగీతం 7.00 తె॥వా., 7.15 సంగీత శిక్షణ 7.30 అమరవాణి, 7.45 మధుర సంగీతం 8.00 ఆం॥వా., 8.15 హిం॥వా. 8.30 సంగీతామృతం, 9.30 వార్తా పఠనము 10.00 మరాఠీ శోభలు, 10.30 కన్నడ శోభలు, 11.00 ప్రసార సమాప్తి.

మ॥ 12.30 బాల్యోత్సవము, 1.00 రంగవల్లి, 1.30 ఆం॥వా., 1.40 చిత్రపథ్ పే, 1.50 తె॥వా., 2.00 వార్తావళి మార్పు, 2.10 ఉ॥వా., 2.20 జానపదగీతం. 3.00 విజయవాడ వారి 4.00 ప్రసారసమాప్తి.

సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 విజయవాడ వారి, 6.00 ఆం॥వా., 6.05 పాంతీయ వార్తలు (ఉర్దూ), 6.15 ప్రాంతీయ వార్తలు, 6.25 ప్రస్తుతాంశము, 6.30 వ్యవసాయిక విషయాలు, 7.00 తె॥వా., 7.15 దీక్ష, 7.25 ముఖ్య ప్రకటనలు, 7.30 సమస్యాపూరణం, 7.45 మన రాష్ట్రాంగం, 7.55 విరామ సంగీతం. 8.00 ఆంగ్ల ప్రసంగం, 8.10 విరామ సంగీతం, 8.15 తుమూనపుపాట, 8.20 నగరవాణి, నగర్‌లోకలు, 8.30 చిత్రగీతము, 8.55 ప్రస్తుతాంశం, 9.00 ఆం॥వా., 9.15 ఉ॥వా., 9.30 ప్రసంగం (ఉర్దూ), 9.40 లోకల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 9.45 రూపకము (హిందీ), 10.15 డి ఆర్. పార్వతీకర్, 10.30 ఆం॥వా., 10.35 వాణీవరణ సూచన, అవగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

ఉ॥ 6.00 హైదరాబాదు ఎ వారి, 7.45 ప్రసార సమాప్తి.

8.00 హైదరాబాద్ ఎ వారి, 9.30 వాణీవరణ సూచన ప్రసార సమాప్తి-

(హైదరాబాద్ మార్కెటు)

మ॥ 12.30 టి.ఎస్. రంగవాయిస్ 1.00 హైదరాబాద్ ఎ వారి, 2.10 వాద్య సంగీతం, 2.20 హైదరాబాదు ఎ వారి, 4.00 ప్రసార సమాప్తి.

సా॥ 5.30 హైదరాబాదు ఎ వారి, 7.00 తె॥వా., 7.15 హైదరాబాదు ఎ వారి, 9.15 ఫోకస్, 9.30 వి. నరసింహ విజ. 10.30 హైదరాబాదు ఎ వారి, 10.35 వాణీవరణ సూచన, అవగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ॥ 6.00 వందేమాతరం తుళో దయం, ప్రసార విశేషాలు, 6.10 భక్తిరంజని, 6.40 ఆం॥వా., 6.45 సూక్తి ముక్తావళి, 6.50 వాద్యసంగీతము, 7.00 తె॥వా., 7.15 సంగీత శిక్షణ (సీనియర్లకు). 7.30 అమరవాణి, 7.45 హిందీపాఠం, 8.00 ఆం॥వా., 8.15 హిం॥వా., 8.30 బొమ్మరిల్లు, 9.15 ప్రసారసమాప్తి.

మ॥ 12.30 వాణీమాను పుష్పావతీదేవి, 1.00 రంగవల్లి, 1.30 ఆం॥వా., 1.40 హిం॥వా., 1.50 తె॥వా., 2.00 వాణీవరణ సూచన, ప్రసార సమాప్తి.

3.00 ఆమూనుపం వాటిక 4.00 ప్రసార సమాప్తి.

సా॥ 5.30 స్థానిక ప్రకటనలు, 5.35 వ్యర్థముమంది అర్థము రూపకం కథనం ప్రయోగ. 6.00 ఆం॥వా., 6.05 వాద్యబృందం. 6.15 ప్రాంతీయ వార్త లు. 6.25 ప్రస్తుతాంశము, 6.30 వంట నిరులు, 7.00 తె॥వా., 7.15 దీక్ష, 7.25 ముఖ్య ప్రకటనలు, 7.45 చిత్ర తరంగిణి, 8.15 ధనక్ హిందీలో వార్తాప్రసారము, 8.30 వాణీమాను పుష్పావతీదేవి, 8.55 ప్రస్తుతాంశం, 9.00 ఆం॥వా., 9.15 ఫోకస్, 9.30 సంగీత కచేరి (హైదరాబాద్ మంగళి) 10.00 ఆం॥వా., 10.35 అవగణమన, ప్రసార సమాప్తి.

భారతప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్ముతున్నది

నగర బహిరంగసభలో కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ డాంగే వివరణ

హైదరాబాద్, జూన్ 17

ఇందిరాగాంధి ప్రభుత్వం దేశాన్ని అమెరికావారికి అమ్మివేయటం ప్రారంభించినదని, దానికి అపుటకు ప్రజాంతా జాగ్రతతో పోరాటం జరుపాలని భారత కమ్యూనిస్టుపార్టీ (మితవాద వర్గం) చైర్మన్ శ్రీ డాంగే పేర్కొనుట జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ చెప్పారు.

ఈమధ్య శ్రీమతి గాంధీ ప్రసంగిస్తూ, దేశాన్ని మాము అమెరికా వారికి అమ్మలేదని అన్నారు. ఆమాట మాత్రం నిజమే. దాన్ని అంతర్వరగా అమ్ముట కష్టమే. అమెరికా పత్రికలు గొంగి యూపాయిలువ తగ్గించటం, భారత-అమెరికా విద్యా కాంట్రాక్టు పద్ధతులు, రేడియో ప్రసార రేట్ల నిర్మాణం ఇవన్నీ దేశపు అమ్ముకం ప్రారంభమైనదన్న విషయాన్ని సూచిస్తున్నాయని శ్రీ డాంగే అన్నారు.

రూపాయివిలువ తగ్గింపుకు నిర్ణయాన్ని చేసిన విధానాన్ని శ్రీ డాంగే విమర్శించారు ఇపుడు రూపాయివిలువ తగ్గించుమన్న అమెరికావారు, దేశపు కార్మికుల వేతనాలు తగ్గించుమంటారని, అందుచేత కార్మికులు, మధ్యతరగతి ప్రజలూ సమ్మెలకూ, జైళ్లకూ సిద్ధం కావాలని శ్రీ డాంగే పూరించారు. ఇందుకుపూనుకోకపోతే మనం పరాధీన యాతనలు అనుభవించవలసి ఉంటుందన్నారు.

అమెరికావారు వియత్నాంనుండి తరలిపోవటం కష్టంలనే భారతప్రధాని భారతదేశంనుండి అమెరికావారు తరలిపోవటం కూడా కష్టమేనని అనగలదన్నారు.

సభకు ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.

అఖిలభారతపార్టీ కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు ప్రసంగిస్తూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 18 సంవత్సరాలైనా తమ భవిష్యత్, దేశభవిష్యత్తు ఏమవుతుందా అని ప్రజలు ఆందోళన పడవలసి వచ్చిందన్నారు.

చర్ల సిమెంటు ఫ్యాక్టరీ కార్మికసమ్మె

కరిగిపోన్న ప్రారంభమైట్లువార్త

హైదరాబాదు, జూన్ 17

కాయకా రాలు విభిన్నమైనందున మాచర్ల సిమెంటు కర్మాగార కార్మికులు నిన్న సమ్మె ప్రారంభించారు ఈ సమ్మెను ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసూ కలసి నడుపుతున్నాయి.

మేలో జరిగిన సమ్మె కాలానికి కార్మికుల వేతనాలలో కోతపెట్టటం, ఇతర రాయితీలు తర్యలను వీరు నిరసిస్తున్నారు.

రుమేనియాలో చైనా ప్రధాని

బుఖారెస్టు, జూన్ 17

ఎలిమిదిరోజులు రుమేనియాలో అధికార పర్యటనకు చైనా ప్రధాని శ్రీ. ఎన్ లై వచ్చారు. వీరు నిన్న విమానాశ్రయంలో కిగగా నేఘనమైన స్వాగతం ఇచ్చారు.

రుమేనియా ప్రధాని మారర్ స్వాగత వచనాలు చెప్పారు చైనా ప్రధానితో, మిత్రత్వం, సహకారం, మార్క్సిజం, లెనినిజం, పోషణ స్థితి శాంతికొరకు జరిగే పోరాటాలకు దివ్యమైన మోరల్ చెప్పారు.

స్వాగతానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రుమేనియా అనుసరిస్తున్న స్వతంత్ర జాతీయ విధానంవల్ల, పోషణ స్థితి రాజ్యాలలో జాతి ప్రత్యేక స్థానం లభించినదని చైనా ప్రధాని చెప్పారు

మధ్యతరగతి, సన్నతరగతి పత్రికలమీద అదనపు భారం

రూపాయివిలువ తగ్గింపువల్ల

పెరిందని శ్రీ భట్ విమర్శ

పూనా, జూన్ 17

భారతీయ భాషాపత్రికల సంఘ అధ్యక్షులు శ్రీ భట్, దిగుమతైన న్యూస్ ప్రింటుధరలు రూపాయి మూల్యం విలువ తగ్గింపువల్ల పెరుగుతాయని ఈ పెరుగుదల మేరకు చందా సబ్సిడీ ఇవ్వకపోయిన మధ్యతరగతి పత్రికలు మనలేవని అన్నారు

50 వేలు, అంతకు తక్కువ ప్రతులు అమ్మే పత్రికలకు సబ్సిడీ ఇచ్చిన న్యూస్ ప్రింటు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రూపాయివిలువ తగ్గింపువల్ల పత్రికలకు ఆర్థికభారం అధికమైనదన్నారు. ముఖ్యంగా చిన్నపత్రికలపై ప్రమాదకరంగా తయారైనదని చెప్పారు.

కమ్యూనిస్టు చైనా కొత్త మ్యాపులలో సిక్కిం, భూటాన్

బాల్టిమోర్ సన్ పత్రిక వెల్లడి

బాల్టిమోర్, జూన్ 17

కమ్యూనిస్టుచైనా ప్రకటించిన కొత్త మ్యాపులలో సిక్కిమ్ భూటాన్ లను చైనా భూభాగంగా చూపినట్లు "బాల్టిమోర్ సన్" పత్రిక సోమవారం వెల్లడించింది.

ఇటీవల అమెరికాలో ఇండియాలోని నీఫా (ఈశాన్య సరిహద్దు ప్రాంతం), అస్సామ్ రాష్ట్రంలో కొంతభాగం చైనా భూభాగంగా మారటం జరిగిందని గాంగ్‌టాక్ (సిక్కిం)లోని అప్రతిహత విశేషాలు సంపాదక వార్తను బాల్టిమోర్ సన్ ప్రచురించింది.

చాలా కాలం నుండి చైనా వేస్తున్న ఈ మ్యాపుల యుద్ధాన్ని గురించి సిక్కిం, భూటాన్ అధికారులు ఆందోళన చెందుతున్నారని అనిపిస్తోంది. "ఈ మ్యాపులనుబట్టి చైనా యుద్ధోన్మాదం మరింత ప్రమాదం చాలను పట్టు ఉద్ధరిస్తారులు భావిస్తున్నారు" అని ఈవిశేషాలు సంపాదన వార్తలో ఉన్నది.

1954-1962 సంవత్సరాల మధ్య చైనా కమ్యూనిస్టులు ప్రకటించిన బాల్టిమోర్‌లో ఇండియాలోని విశాల భూభాగాలను చైనా వాతనదిగా చూపించింది. అని "సన్" విశేషాలు. "ఈ చాలా మ్యాపులనుబట్టి కమ్యూనిస్టు చైనా హిమాలయ ప్రాంతాన్ని కబళించటానికి కొత్త యెత్తులు వేస్తున్నట్లు భావించబడుతున్నది" అని ప్రచారం విశేషాలు.

ఇంతకుముందు టిబెట్ చైనా భూభాగమని మ్యాపులు ప్రకటించిన 1950లో కమ్యూనిస్టుచైనా దాని పై పైచాలనుపంచి కలిపింది

అంతేకాకుండా ఆగ్నేయాసియా, దూర ప్రాంతాలలో అనేక ప్రాంతాలు కొన్నిశతాబ్దాల క్రితం చైనావని కమ్యూనిస్టు చైనా తెలుపుతున్నది.

కేంద్రోద్యోగులకు కరువు భత్యం ఏ పద్ధతిన పెంచాలి?

పరిశీలనకు కమీషన్ నియామకం

న్యూఢిల్లీ, జూన్ 17

ఏ సిద్ధాంతాలు ప్రాతిపదికగా కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువు భత్యం పెంచాలి, ఒకవేళ పెంచితే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపైన ప్రయివేటు సంస్థలనిర్వాహకులపైన దాని ప్రభావము ఎలా ఉంటుంది తుణ్ణంగా పరిశీలించేందుకు భారత ప్రభుత్వము వేతనాల కమీషన్‌ను నియమించింది.

జీవనవ్యయం పెరుగుదలవల్ల ఉద్యోగులకు ఎంత వరకూ పరిహారం చెల్లించాలన్న విషయం మధ్యవర్తి తీర్పుకు వదలడానికి కూడా కేంద్రం నిర్ణయించింది ప్రభుత్వానికి నివ్వబడింది ప్రతివిధులకు మధ్య సమూలోచనలు ఫలించనందున ఈ మధ్యవర్తిత్వము తలపెట్టబడింది. ఇందుపై త్వరలోనే అధికారప్రకటన వెలువడుతుంది.

దుక్కి ఇనుము ఉత్పత్తిలో విలాయిసు అగ్రస్థానం

న్యూఢిల్లీ, జూన్ 17

1966 మే నెలలో విలాయిస్ ఉక్కు కర్మాగారం 1,87,993 టన్నుల ఉక్కును ఉత్పత్తి చేసింది. దానిలో 40,264 టన్నుల రయిలు పట్టాలు, ఇతర ఉక్కు పట్టాలు, 82,602 టన్నుల బాణ్యపు ఇనుప సరుకులు, 65,132 టన్నుల ఇనుప కడ్డీలు చేరి వున్నాయి.

విలాయిస్ కర్మాగారములోని పెట్టుడు కొలిమి 1,87,526 టన్నుల దుక్కిఇనుమునుకూడ ఉత్పత్తి చేశాయి. ఇంతకు ముందు ఏ నెలలో ఉత్పత్తి అయిన దుక్కిఇనుము కంటె కూడ ఇది అధికం. నం. 4 పెట్టుడు కొలిమి ఒక్కటే 61,126 టన్నుల దుక్కిఇనుమును ఉత్పత్తి చేసింది ఈ నెలలో జరిగిన ఇనుపకడ్డీల ఉత్పత్తి కూడ 1,51,080 టన్నులుంది. యిది కూడా లోగడ ఏ నెలలో జరిగిన ఉత్పత్తి కంటే అధికమే. 500 టన్నుల ఓపెన్ హార్తు కొలిమిలో తయారయిన 64,944 టన్నుల ఉక్కుకూడా ఇందులో చేరివుంది. ఇదేగాక రోటింగు మిల్లులు జనవరిలో 1,28,804 టన్నుల రేకులను తీగను ఉత్పత్తి చేశాయి.

అంతేగాక 1966 మే నెలలో విలాయిస్ ఉక్కు కర్మాగారములో దయచేసిన ఉత్పత్తి ప్రమాణాలు కూడా యెక్కువ అయాయి.

(టాస్)

విజయవంతమైన 6వ సంయుక్త వారం

శ్రీ విజయ్ ప్రొడక్షన్స్

అగ్గిబరాటా

(కలుసు)

నిర్మాత, దర్శకుడు: వి. విజయలాలాకృష్ణ — సంగీతం: విజయ కృష్ణమూర్తి

నా॥ ఎన్.టి. రామారావు, రాజశ్రీ, వాణిశ్రీ, ముక్కామల, రామదాస్ (నూతన నటుడు), రమణారెడ్డి, మధాసుల (కొత్త నటి) తారాగణం

అశోక్ - హైదరాబాద్ — అంజలి - విశాఖపట్నం

రోజు 3 ఆటలు: 3.30, 6.00, 8.30

మరియు శివ వారం! లక్ష్మి - వరంగల్

పూర్ణా పిక్చర్స్ రిలీజ్

16వ సంయుక్త వారం

నవకేతన్ ఆర్టిస్టిక్స్

గేట్

న్యూయార్క్‌లో ప్రొఫెసర్ కాలిన కలర్ సినిమా తయారు చేసినది

నిర్మాత: దేవానంద్ — దర్శకత్వం: విజయానంద్

సంగీతం: ఎస్. డి. బర్మన్

నా॥ దేవానంద్, వహీదా రెహమాన్, కిశోర్ సాహు, ప్రాణ్, జానీ వాకర్, ఆగా, జలాల్ ఆగా.

ప్యాలెస్ (హైదరాబాద్) — అమృత (విశాఖపట్నం)

రోజు 3 ఆటలు: 3.45, 6.0, 8.30.

మరియు మోహన్ - వరంగల్

శ్రీ బాలాజీ పిక్చర్స్ రిలీజ్

21వ సంయుక్త వారం

శ్రీదేవి ప్రొడక్షన్స్

పరమానందయ్య శిష్యులు

దర్శకత్వం: సి. పుల్లయ్య — నిర్మాత: తోట సుబ్బారావు — సంగీతం: ఘంటసాల

నా॥ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి, శాయాదేవి, ముక్కామల, పద్మనాభం, రోజారమణి, రాజబాబు, అల్లు రామలింగయ్య.

సాగర్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3.15, 6.00, 9.30

మరియు ప్రసాద్ - విశాఖపట్నం — వెంకటలక్ష్మి టాకీస్ - ఖమ్మంమెట్ట

శ్రీ గణపతి పిక్చర్స్ రిలీజ్

వేడి చూడండి: వేడి చూడండి:





శుభోదయం! స్వప్న

యొక్క మంచు వంటి మెత్తని అందంతో నిద్రలేండి.

పాత్ర లేవండి. పాత్రలేవండి - అవునే తెల్లవారింది. అద్దంలో మిమ్మల్ని చూసుకోండి. మీ శరీరం మరింత మృదువుగా, మరింత అందంగా కనబడుతుంది - అంతా స్వప్న సబ్బు మహాత్మ్యం. గులాబీ రంగు గల, సువాసన గల స్వప్నతో అందాన్ని సమకూర్చే నూనెలు వున్నాయి. వాటి మూలంగా, మీ చర్మం బాగా, మంచులా మెత్తగా, అందంగా అవుతుంది.

కేవలం స్వప్నలో మాత్రమే - అమెరికాకు చెందిన మాన్‌సాంటో అభివృద్ధి పరచిన, టి. సి. పి. అనే దుర్గంధ నివారిణి వుంది. టి. సి. పి. గల స్వప్న రోజంతా మిమ్మల్ని తాజాగా వుంచుతుంది... శరీరం నుండి వుంచి మిమ్మల్ని కాపాడుతుంది.

స్వప్న సౌందర్య సబ్బు

టి. సి. పి. అనే దుర్గంధ నివారిణి కలదు.

Swapna

స్వస్తిక్

నేటిరాత్రి నేటిరాత్రి

ఉత్కృష్టమ వినోదవంతమైన చిత్రం శతాబ్దంలో ఒక పర్యాయమే వస్తుంది
ప్రముఖంగా పొగడుతున్న చిత్రం

వారు చిత్రా నమర్పించు:

* మ మ త *

(ఈస్టుమన్ కలర్)

తారా: జోక్‌కుమార్, ధర్మేంద్ర, సుచిత్రాసేన్, శాలీపాద చక్రవర్తి, సవారి సన్యాల్, జెనిత్, అసిత్‌సేన్, ఛాయాదేవి, ప్రతిమాదేవి, బివిన్ గుప్త, జహర్ రాయ్.

దర్శకత్వం: అసిత్ సేన్ సంగీతం: రోషన్ పాటలు: మజ్రూ

జమ్‌ఖండ్ మహల్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

రెండు థియేటర్లలో మొదటి వారమంతా రోజూ 4 ఆటలు:
11-30, 2-30, 6-00, 9-30

నిరాశచెందక ముందుగానే మీ సీట్లు రిజర్వు చేసుకోండి
జమ్‌ఖండ్‌లో: ఉ॥ 11-30 నుండి 1-0 గం., సా॥ 4-00 నుండి 6-30 వరకు రెండు హౌస్‌ఫుల్ తరగతులకు.
మినర్వాలో: ఆటల సమయాలలో మాత్రమే

మరియు లిబర్టీ - బాంబేడ్ అలంకార్ - లాహూర్
లోక్ దేశాయ్ అండ్ కం. రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి:

ప్రక్కిరిసిన థియేటర్లలో ఆనందోత్సాహాతిరేకులైన ప్రేక్షకుల హృదయాలను ఆయించిన పంచరంగుల చారిత్రకఖండం

ఎన్. సి. ఫిల్మ్స్ సమర్పించు

గుల్షన్ బహార్స్:

సికంద - రే - ఆజం

(ఈస్టుమన్ కలర్)

నిర్మాత: గుల్షన్ బహార్ దర్శకత్వం: కేదార్ కపూర్ సంగీతం: హన్సరాజ్ బహార్

తారా: పృథ్వీరాజ్, బాలాసింగ్, ముంతాజ్, వీణ, విజయలక్ష్మి, జగదీష్ సేట్, ప్రేమ్‌నాథ్, హెలెన్.

ప్రభాత్ హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: మ॥ 12-00, 3-15 6-15, 9-30

నేడే చూడండి

సి. ఐ. డి.

(తెలుగు)

తారా: గురు. టి. రామారావు, జమున, వగైరా.

రీగల్ - సికింద్రాబాద్

ఆటలు: 3.00, 6-30, 9-30

Edited printed and published by M. Narothama Reddy M. A. for the Golkonda Publications, and at Golkonda printing press Hyderabad (Ap.).

ప్రపంచరచయితల మహాసభకు రాష్ట్రపతి సందేశం

న్యూయార్క్, జూన్ 17

ప్రఖ్యాత అమెరికన్ నాటక రచయిత ఆర్థర్ మిల్లర్ సోమవారము వాడిక్కడ ప్రపంచరచయితల సమాఖ్య 84 వ మహా సభకు ప్రారంభోత్సవము చేస్తూ ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా ఖండాలలో సాంస్కృతిక వికాసానికి నూతనవ్యాఖ్యానం అలవరచుకోవలసిందిగా కోరారు.

శ్రీమతి సాఫియా రాధాకృష్ణన్ ఈ మహాసభకు పంపిన సందేశాన్ని చదివి వినిపించింది. ఈ ప్రపంచ రచయితల సమాఖ్యను పి. ఇ. ఎన్. అంటారు, అంటే కవులు, నాటక రచయితలు వ్యాసకర్తలు ఎడిటర్లు నవలా రచయితల ప్రపంచ సమాఖ్య అని అర్థం ఈ మహా సభలో 400 మంది విదేశ ప్రతినిధులు, 200 మంది అమెరికన్ ప్రతినిధులు పాల్గొన్నారు "స్వతంత్ర శక్తిగా రచయితలు" భూమిక గురించి ఈ మహా సభలో అయిదు రోజులు చర్చలు జరుపుతారు.

పి. ఇ. ఎన్. ఇంటర్నేషనల్ అధ్యక్షురాలైన శ్రీ మిల్లర్, తన ప్రసంగంలో ప్రపంచములో అనేక సాంస్కృతిక సంస్థలు రంగాలు అవరోధితంగా మిగిలిపోయాయి. అన్నారు "ఆసియా, ఆఫ్రికాలవిస్తృత సాంస్కృతిక అనుభవాలు, లాటిన్ అమెరికా ఉజ్జ్వలపాత్రతం గురించి ప్రతి సంస్కృతీపరుడూ తెలుసుకోవలసి ఉంటుంది" అన్నారాయన.

ప్రపంచములో రచయితలందరిపట్ల పి. ఇ. ఎన్. భావి బాధ్యతల గురించి శ్రీ మిల్లర్ మాట్లాడారు. సోవియట్ ప్రతినిధివర్గం చివరి విమిషములో రాకుండా మానుకోవటంపట్ల ఆయన విచారం వెల్లడించారు.

భారత రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ తరపున శ్రీమతి బాడియా మాట్లాడుతూ, "ఎవరి అభిప్రాయాలను వారు యథేచ్ఛగా, నిర్భయంగా వెల్లడించుకొనే సంప్రదాయాన్ని అలవరచుకోవలసిందిగా ఆయన రచయితలను కోరారని ఆమె చెప్పింది. ఈ మహాసభ విజయవంతం కావాలని విదేశ ప్రతినిధులు "మానవకల్యాణముతో, కొత్త శక్తులు సంచరించుకొని తమతమ దేశాలకు వెళ్లాలని" రాష్ట్రపతి ఆశాభావం వెల్లడించారు.

శ్రీ మిల్లర్ తన ప్రసంగములో, "ఎట్టకేలకు మేధావుల ప్రాధాన్యము బాగా పెరిగింది" అన్నారు.

"మేధావులప్రభావాన్ని అదుపులో పెట్టటానికి, వారిప్రజ్ఞాపాటవాలను, పెచ్చారు చేయటానికి, కొందరి పుస్తకాలను తగులపెట్టటానికి, కొందర్ని జైల్లో పెట్టటానికి పైశం ప్రయత్నం చేస్తున్నారు" అని చెప్పారాయన.

రచయితల విషయములో ఇలాంటి అన్యాయాలు, అక్రమాలు, జరుగుతున్నాయి కాబట్టే పి. ఇ. ఎన్. మనగడ అవసరమైంది అన్నారు- శ్రీ మిల్లర్.

ఈ మహాసభలో పాల్గొన్న రచయితలు దేశ్య పూ ప్రతినిధులు కాదనీ, అన్ని రకాల అభిప్రాయాలు కలవారూ ఇందులో ఉన్నారనీ, ప్రసంగములో "సాంస్కృతికవికాసం" సాధించటమే విరిలక్ష్యమనీ శ్రీమిల్లర్ చెప్పారు.

సోవియట్ యూనియన్ పంచి పస్తారనుకొన్న ఆరుగురు రచయితల ప్రతినిధివర్గం ఈ సమావేశములో పాల్గొనలేక పోవటం దురదృష్టకరం, అన్నారాయన ఇటీవల పి. వాస్కీ, డేనియల్ అనే ఆసోవియట్ రచయితలను సోవియట్ ప్రభుత్వం జైల్లో పెట్టిన ఉదంతం ఈ సమావేశములో ప్రభావనకు రావచ్చునన్న భయముతోనే సోవియట్ ప్రతినిధివర్గాన్ని ఇక్కడికి సంపాలన్న ఆలోచనను విరమించుకొని ఉండవచ్చు,అని శ్రీమిల్లర్ అభిప్రాయం వెల్లడించారు.

ఇకముందు పి. ఇ. ఎన్ రచయితల కోసం చేయగలిగినదంతా చేస్తుందని ఆయన చెప్పారు. పేరుగల రచయితల సమయములోనే కాకుండా, యావన్మంది రచయితల సమస్యల విషయంలోనూ ఈ సంస్థ శ్రద్ధ తీసుకోగలదన్నారాయన.

గత 42సంవత్సరాలలో పి.ఇ.ఎన్. మహాసభ అమెరికాలో జరగటం ఇదే మొదటిసారి. ఈ వారమంతా రచయితలు అనేక విషయాలపై చర్చలు జరుపుతారు. రచయితలపై సంఘ శాస్త్ర నేత్రల ప్రభావంగురించి రచనలప్రచురించటంలో పబ్లిషర్లు ఎడిటర్ల భూమిక గురించి, రచయితల విషయంలో పెలిబిలిటీ ప్రయోజనాల గురించి చిరుచర్చిస్తారు.

జులైనుండి నగరములో తెలుగు కళాశాల ప్రారంభం

స్వామి వివేకానందవిద్యాసమితి అధ్వర్యాన

హైదరాబాద్, జూన్ 17

స్వామి వివేకానంద విద్యా సమితి (విద్యానగర్ - హైదరాబాదు - 7) వారు గడచిన 10 సంవత్సరములనుండి ఒక ఉన్నత పాఠశాలను నడుపుచున్నారు. వీరు 1.7.1966 నుండి కళలు, వాణిజ్య శాస్త్రము, లోధి చు ఒక వి. యు. వి. కళాశాలను నెలకొల్పుటకు నిశ్చయించినారు. యిందుకు విద్యాశాఖవారి అనుమతి కలదు. ఈ కళాశాలకు ఉస్మానియా విశ్వవిద్యాలయమునకు అనుబంధకళాశాలగా ఉండగలదు. విశ్వవిద్యాలయము నియమించిన పరీక్షాపథకము వారు కళాశాలను సందర్శించియున్నారు.

పైకళాశాలలో దిగువ మాధ్యమిక పాఠశాల ప్రారంభము అయ్యినట్లయితే యుండును.

(1) చరిత్ర — అర్థశాస్త్రము, (2) చరిత్ర — పౌరశాస్త్రము, (3) చరిత్ర — సంస్కృతము, (4) చరిత్ర — తెలుగు, (5) అర్థశాస్త్రము, — వాణిజ్య శాస్త్రము, (6) అర్థశాస్త్రము — పౌరశాస్త్రము (7) తెలుగు - సంస్కృతము.

ప్రస్తుతము ఈ సంస్థ సాయంకళాశాలగ పనిచేయును. కాపున సాయంకళాశాలలో విద్యార్థులనుచేర్చుకొనుటను గూర్చి ఉస్మానియావిశ్వవిద్యాలయము వారు జారీచేసిన నియమములు ఇచ్చటగూడ వర్తించును.

ఈ కళాశాలను క్రమక్రమముగ సంపూర్ణమైన డిగ్రీకళాశాలగరూపొందించుట వివేకానంద విద్యాసమితివారి ఆశయము. ప్రయోగాత్మకముగ ఈ సంస్థ ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వము వారు మిక్కిలి సానుభూతితో ఉపక్షించుచున్నారు. ఈ తెలుగు కళాశాలను స్థాపించుటకయి ప్రభుత్వము వారు అనుమతించి రు 15,000/- నహాయక నిధిని మంజూరు చేసియున్నారు. 1966 - 67 సంవత్సరపు బడ్జెట్టులో మరివేల రూపాయలను తెలుగులో విశ్వవిద్యాలయస్థాయి పాఠ్యగ్రంథములను సిద్ధము చేయించుటకు ప్రభుత్వము వారు కేటాయించి ఉన్నారు. ఇటీవలనే అధికారభాషా శాసనము జారీచేయబడినది

విద్యాబోధనము జాతీయతుకయి మాతృభాషాఉత్కృష్టతమును, మిక్కిలి ఫలవంతమును అగు సాధనము అని ఇప్పుడు వేరుగ చెప్పవక్కరలేదు. ఈ కళాశాలలో శిక్షణ పొందు విద్యార్థులకు మంచి ఉద్యోగములు లభించుటకు ఎంతో అవకాశమున్నదని కళాశాలా స్థాపకుల దృఢ విశ్వాసము. విద్యార్థుల ఉన్నత విద్యావకాశములును సురక్షితముగ ఉండగలవు. కావున తమ పుత్రులను, పుత్రికలను ఈ కళాశాలకు పంపవలసినదిగ వివేకానంద విద్యాసమితివారు ఆంధ్ర మహాజనులకు విజ్ఞప్తి చేయుచున్నారు మనరాష్ట్రపు యువతీ యువకులు ఈ ఉత్తమమయిన అవకాశము సద్వినియోగించుకొని, లాభము పొందగలరని సమితివారి నమ్మకము. కళాశాలను గూర్చి ఇతర వివరములను, ఈ దిగువ చిరునామాకు ప్రాసి తెలిసికొనవచ్చును.

పి స్పి పాల్

ఎస్. వి. ఇ. ఎన్. తెలుగు కళాశాల, విద్యానగర్, హైదరాబాద్ - 7

కేంద్ర ప్రభుత్వోద్యోగుల జాతీయ సమితి సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 17

జూన్ 22 వ తేదీన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘ జాతీయ కౌన్సిల్ సమావేశం జరుగనున్నది. ప్రభుత్వోద్యోగుల కోర్కెను ప్రభుత్వం మధ్యవర్తి నివేదించిన నిర్ణయాన్ని సమావేశం తర్కిస్తుంది.

మధ్యవర్తి తీర్పు ఉద్యోగులకు సంతృప్తికరంగా ఉండకపోయినా తీసికొనవలసిన చర్యలను సమావేశము నిర్ణయిస్తుంది. —

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘము

హైదరాబాదు, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయసంఘము యొక్క కార్యనిర్వహణ సమితి సమావేశము 21 జూన్ 1966 వ తేదీ సాయంత్రము 5 30 గంటలకు హైదరాబాదులో దిల్కుషాబల్లిలోని ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి కార్యాలయమున జరుగుతుంది. ఈ సమావేశములో వివిధ అంశాలను చర్చించనున్నారు.

వేధిపాదశి

రూపాయి విలువ తగ్గింపు

అయ్యా!

ఇతరదేశాల కరెన్సీలో మార్పిడికి సంబంధించినంతమట్టుకే రూపాయి విలువను తగ్గించిది మన భారత ప్రభుత్వము, దేశంలో రూపాయికి అనగా దేశమనిదృష్ట్యా ఎప్పటివిలువేమంటుందని భారత ప్రభుత్వము ప్రజలకనగా తెప్పవాడికి ప్రయత్నిస్తూన్నా అదిక్షణి దేది కాదనిస్తుంది దీనికి కారణము దేశంలోని పరకల ధరలు మిన్నుముట్టినట్లు గోచరిస్తుంది. రూపాయి విలువ తగ్గడము. తమల పాకుల ధర పెరగడం దీనికి ఉదాహరణము.

ఎప్పటికైనా రూపాయికి తగులైన విలువ లభించేటట్లు చేయగలగడం దేశాదము చేయాలి, అని అర్థిక శాస్త్రజ్ఞులు చెప్పారు కాని ఇతర దేశాలలో అభివృద్ధి కాంక్షట్టుకు విరళమైనది. పోనిరూపాయికి విలువ తగ్గించడం మూలంగా దేశానికి అర్థిక ప్రయోజనాలు ఘనమైనవి ఏమైనా ఉన్నాయా? అంటే అవునని ఖండితముగా చెప్పేవారు, నమ్మశక్యంగలవారు కానరావడంలేదు

రూపాయి విలువ తగ్గిచడం వల్ల విదేశాలలో మనవరకుం ధరలు ఇతర దేశాల వరకుం పోటీ కలిగేవిగా ఉంటాయని. మన సరకులకు గిరాకీ పెరుగుతుందని అవుడు విదేశీ ప్రదేశం అధికంగా ఆర్జించవచ్చునని చెబుతున్నారు. అలాంటిపుడు పోటీ చేయగాలికి తగినంత అధికంగా మనం ఉత్పత్తి చేయడంలేదు. అంటే గిరాకీ పెరిగినా మనం లబ్ధి పొందలేము

దిగుమతులు తగ్గుతాయి కనుక ఆదాయ లాభముంటారు. ఎగుమతుల వల్ల లాభముండదు. దిగుమతులకు అధికంగా చెల్లించవలసివస్తుంది. దేశములో ధరలు పెరుగుతాయి. ప్రపోల్యం అధికంగా అవుతుంది రూపాయి విలువ తగ్గించడంవల్ల సంభవించే పరిణామాలు ఇవి. అంటే దీని ఉద్దేశ్యం దీనివలన అధికకాలంలో రూపాయి విలువ మరొక పర్యాయం తగ్గించకుండా ఉంటే అదే ఒక లాభం

ఇట్లు
హిమాయత్‌నగర్, హైదరాబాదు | వి. జనార్దన రావు

ఊపిరాడనివ్వని ఇటీ పన్ను

అయ్యా,

కాలూ - అయ్యూర్‌లో పంచాయతీకమిటీ యింటిపన్ను పెంచడం లాభము హెచ్చింపుదేని ప్రతి యింటికి నోటీసులు ఇచ్చినారు యిలా ఒకే సారి యింటి పన్ను పెరగటమువల్ల ప్రతి సామాన్య మానవుడు మొదలు పరిశిన శెట్టులాగ విశ్రాంతి తెలుపుచున్నాడు. నేటి జీవనధరలు భూమండలము నుండి చంద్రమండలము వాటి మాధ్య గోలము లో ప్రవేశించలేకున్నది. యిప్పటికిని కరణాలు అధికధరలవల్ల ప్రజలు పడుతున్న పనుయములో మోకాలిపై రోకటిపోటన్నట్లు పంచాయతీ కమిటీ యింటిపన్ను నోటీసు వల్ల స్పష్టమవుతున్నది. ప్రజలు ఆందోళన పెడుచున్నారు. యింటిఅధికారి, తహశీల్దారు గ్రామాధికారి, పంచాయతీ కార్యదర్శి కావున నేటి నివక్కర పరిస్థితులలో పంచాయతీ కమిటీవారు యిలావున్న హెచ్చింపు తెయ్యడము న్యాయమేకాయినైన నేటిపరిస్థితిగ్రహించి దీనికి సంబంధించిన అధికారులు శీఘ్ర పరిశీలించి హెచ్చింపును రద్దుచెయ్యగలరని కోరుచున్నాము. ఇట్లు

గంగాధర్ చిట్స్, కాశీశ్వరు, యస్, గంగారెడ్డి, రాములు అర్యూర్.

పెద్యాలు జాతు విస్తులు సుగాలి, ఎరుకల, యానాదుల చేర్పునకు యోచన

హైదరాబాద్, జూన్ 17

తెలంగాణ ప్రాంతంలోని సుగాలి, యెరుకల, యానాది జాతుల వారిని షెడ్యూలు తెగల జాబితాలో చేర్చే విషయాన్ని కేంద్రం ఆలోచిస్తున్నదని రాష్ట్రములోని కొండతెగల పరిశోధక సంస్థ, టెయిబింగుఇన్ స్టిట్యూట్ ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ప్రకాష్ చెప్పారు.

నిత్యావసర వస్తువులు: హనుమకొండ ప్రజల యిక్కట్లు

అయ్యా,

వరంగల్ జిల్లా హనుమకొండ నివాసులు నిత్యావసర వస్తువులకై నానా బాధలుపడుచున్నారు. ఇవి ప్రభుత్వం వారు సరిగా వస్తువులను సరఫరాచేయకుండుటచేత వర్ధనుచున్నవో లేక వర్తకులు ప్రజలకుముగా కల్పించుచున్నారో అర్థమవుటలేదు పదుకాణాలవద్దకు పోయినను తగినవస్తువు లేదనుచు తక్కువ వేరొకమాట లేదు. ఈవిషయములో పట్టణముతో యిను కొన్నచాటికన్న మిన్న యివి యగుచున్నవి. అక్కడ చోట్లను పంచదార రూ॥ 1 85 ప్రభుత్వ కంట్రోలు రేటు నకు దొరుకుచుండ రూ. 1-50యిచ్చి వను దొరుకుట కష్టమగుచున్నది. వర్షాకాలము లో విద్యుద్దీపముల అగత్యత నున్నను కిరసనాయిలు దీపములు వెలిగించుకొందమన్న అదికూడ దొరుకు పరిస్థితులలో లేదు. ఈ మధ్య ఒక దుకాణమునకు పోయి గోధుమ రవ్వ యిమ్మనగా తనవద్ద సేమియా లేదని కొద్దిసేపు ప్రతిమిలాడి ఎక్కువ ధర చెల్లించేదమనిన లోపలినుండి తెచ్చి యిచ్చినాడు. మొదటలేని వస్తువు తదుపరి ఎలావచ్చినదో అర్థముకాలేదు. దీనివలన కొద్దిగోప్పోకన్నవిలున్నంత వరకు అక్రమ లాభముల కార్జించు వర్తకులే కలవి చుచున్నారు. కావున ప్రభుత్వమువారు ఈ అక్రమార్జనపరులైన వర్తకులపై గట్టి చర్యలు చర్యలు రముగైకొని ప్రజల యిక్కట్లు జాగ్రగండులకు కోరుచున్నాము.

ఇట్లు
టి. సుబ్రహ్మణ్యశాస్త్రి
హనుమకొండ
వరంగల్.

నవ్య నాటక సమితి నూతన కార్యవర్గం

హైదరాబాద్, జూన్ 17

ఇటీవల హైదరాబాద్ సి.వి. హాలులో జరిగిన సర్వసభ్య సమావేశంలో నవ్య నాటక సమితి 1966-67 కు గాను ఈ దిగువ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నది:

అధ్యక్షులు శ్రీ సి హెచ్. వి. మూర్తి, రాజు ఉపాధ్యక్షులు శ్రీ వేమురాజ నరసింహారావు శ్రీ యస్. వి. రావు శ్రీ ఎ. చక్రపాణి శ్రీ దాసు బాలకృష్ణమూర్తి, ప్రధానకార్యదర్శి శ్రీ వి. వర్మవాకిరెడ్డి కార్యదర్శి శ్రీ వి. గోవిందరాజులు, కోశాధికారి శ్రీ ఉ. వెంకటరెడ్డి, సభ్యులుగా శ్రీ పై. రాధాకృష్ణమూర్తి, శ్రీ శ్రీపాద సోమేశ్వరరావు, శ్రీమతి వి. నాగమణి.

సలహాసంఘం చైర్మన్ శ్రీ దుక్కిపాటి మధుసూదన రావు కార్యదర్శి శ్రీ డి. హనుమంతరావు, సంగీతవిభాగము చైర్మన్ శ్రీ కేసరిలాలేశ్వర్ కార్యదర్శి కుమారి యస్. జయలక్ష్మి రంగస్థల కార్యవాహక కమిటీ చైర్మన్ శ్రీ వి. వేణుగోపాల రావు, కార్యదర్శి శ్రీ పి. సుబ్రహ్మణ్యం.

ఎరువులధర యాభై శాతం పెంచాలని

మద్రాసు, మైసూరు,ఆంధ్రప్రదేశ్ ఉత్పత్తిదార్ల అభ్యర్థన

మద్రాసు జూన్ 17

మద్రాసు, మైసూరు,ఆంధ్రప్రదేశ్ లకు చెందిన ఎనిమిదిమంది రసాయన ఎరువుల ఉత్పత్తిదారులు ఎరువుల ధరలను యాభై శాతం పెంచుటకు కేంద్ర ప్రభుత్వాన్ని కోరనిశ్చయించారు 18 వ తేదీన దిల్లీ ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుసుకొని ఈ విషయము చెబుతారు

ఈ ఎనిమిది కర్మాగారాల మొత్తం ఉత్పత్తి శక్తి 9.5 లక్షల టన్నులు టుంది. ఇవి సూపర్ ఫాస్ఫేట్, ఎరువుల మిశ్రమాలను తయారుచేస్తాయి.

ఎరువుల ఉత్పత్తిదారుల సంఘము అందజేసిన ప్రకారం టన్నుధర రు.220. పరిస్థితులు తమచేతిలోనుండి జారిపోవటం వలన, ధర గిట్టుబాటు కావటంలేదనీ ప్రస్తుతం ఉత్పత్తిఖర్చు టన్నుకు 340 రూపాయలవుతున్నందున ఈ పెరుగుదల రూపాయి మారకంవిలువ తగ్గింపువల్ల రాలేదనీ ఈఎనిమిది మిశ్రమాలవారూ అంటున్నారు.

నేడు, రేపు ఉ॥ 11-30 గం॥ ప్రత్యేక ఆట:

ఆంజనీ ప్రొడక్షన్స్:

* అనార్‌కలి *

(తెలుగు)

అషా టాకీస్

కాలింగ్, (హైదరాబాద్)

జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

రామంతపూర్, హైదరాబాద్-18 (ఆం. ప్ర.)

దిగువ సదాచారించిన పదవులకు 15-7-66 తరకు ప్రిన్సిపాల్ కు అందునట్లుగా దరఖాస్తులు కోరబడుతున్నవి.

(1) సివిల్ ఇంజనీరింగ్ శాఖలో లెక్చరర్ (ఒక పదవి)
స్కేలు 350- 350- 380- 380- 30- 410- 30- 590 ఇ. బి. 30- 770- 40-850 మరియు అలౌన్సులు.

(2) సివిల్ ఇంజనీరింగ్ శాఖలో అసిస్టెంట్ లెక్చరర్ (ఒక పదవి)
స్కేలు: 260- 10- 300- 15- 400- 25/2 500 మరియు అలౌన్సులు.

యోగ్యతలు :-

1 వ పదవికి - రెండు సంవత్సరముల వృత్తి అనుభవంతో సివిల్ ఇంజనీరింగ్‌లో రెండవ తరగతి డిగ్రీ.

2 వ పదవికి - సివిల్ ఇంజనీరింగ్‌లో రెండవ తరగతి డిగ్రీ.

ప్రిన్సిపాల్

విమలానెహ్రూ గర్ల్స్ పాలిటెక్నిక్, హైదరాబాద్

(ఎగ్జిబిషన్ సొసైటీచే నిర్వహణ)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్-(ఆం.ప్ర.)

ప్రవేశము

దిగువ సదాచారించిన కోర్సుల మొదటి సంవత్సరంలో చేరుటకై మహిళా అభ్యర్థులనుండి 30-6-66 సా॥ 5-0 గం॥ లోపు దరఖాస్తులు ప్రిన్సిపాల్ కు అందునట్లు కోరబడుతున్నవి. రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతీయ అభ్యర్థులకు ప్రాధాన్యం.

బోధనాభాష ఇంగ్లీషు

1. సివిల్ ఇంజనీరింగ్‌లో పై సెన్సియేట - 3 సం॥
2. ఎలక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో, పై సెన్సియేట్ - 3 సం॥
3. అర్బి టెక్చరల్ ప్రాక్టికల్ మరియు అసిస్టెంట్ షిప్‌లో సర్టిఫికెట్. 3 సం॥
4. డ్రాయింగ్, ఫుడ్ టెక్నాలజీలో డిప్లమా - 3 సం॥
5. కమర్షియల్ ప్రాక్టీసులో డిప్లమా - 2 సం॥
6. ఫార్మసీలో డిప్లమా. 2 సం॥

ప్రాస్పెక్టసులు, దరఖాస్తు ఫారములు ఆఫీసులో నగదు 25 పైసలు చెల్లించి ప్రిన్సిపాల్ నుండి పొందవచ్చును. పోస్టుద్వారా కావలెనంటే దరఖాస్తు ఫారంకు 25 పైసలు మరియు 9"×4" సైజుకో స్వంత అడ్రసు, (25 పైసలు) పోస్టేజి స్టాంపులగల కవరు పంపవలెను.

వయస్సు :- 1-7-66 కు 15 సం॥ నిండియు 21 సంలోపు వయస్సు కలిగి యుండవలెను. ప్రత్యేక విషయములలో ఉన్నత వయోపరిమితి సడలింపుగలదు.

యోగ్యతలు :- అగ్రిగేట్‌లో 40 శాతం మార్కులతో హైస్కూల్ ఎస్. ఎస్. సి. లేక సమానమైన పరీక్ష పాస్‌ను ప్రత్యేక విషయములలో సడలింపుగలదు. సాధారణ గణితం ముఖ్యం. మొదటి 3 కోర్సులకు హయ్యర్ లేక కంపోజిట్ గణితములు వారికి ప్రాముఖ్యం. 4 వ నెంబరు కోర్సుకు సామాన్య గణితం. సామాన్యశాస్త్రం. 6 వ నెంబరు కోర్సుకు సామాన్యశాస్త్రం తప్పనిసరి. కంపార్టుమెంటల్ అభ్యర్థులు అనర్హులు.

రుసుము :- బోధనారుసుంలేదు. స్టూడెంట్స్ అదనపు రుసుము స్పోర్ట్స్. మాగజైన్ రుసుము కింద రు. 17/- కాషన్ డిపాజిట్ రు. 25/- మొత్తం రు. 42/- ప్రవేశ సమయంలో చెల్లించవలెను.

స్కాలర్‌షిప్, ఫుడ్ టెక్నాలజీ విద్యార్థినుల ప్రాక్టికల్స్ కింద సంవత్సరంలో 10 నెలలు ప్రతినెల రు. 8/- చెల్లించవలెను

స్టయిపెండ్ :- అనుమతించిన విద్యార్థినులకు మెరిట్ - కమ్-మీన్స్ పద్ధతుల పై వర్గ% నకు 10 నెలలు మాత్రమే ప్రతినెల రు 30 హాస్టల్ బోర్డింగ్ రు. 5/-) స్టయిపెండ్స్ యివ్వబడును.

సం/- ప్రిన్సిపాల్

నేడే చూడండి నేడే చూడండి

అమరావతి చిత్రా వారి

పాదుకా పట్టాభిషేకము

తారా: కాంతారావు, బాలయ్య, హరనాథ్, ధూళిపాళ, రమణారెడ్డి, కృష్ణకుమారి, వాణిశ్రీ, సూర్యకాంతం వగైరా.

రీమల్ హైదరాబాద్ 11-30, 2-30, 6-00, 9-30 రాజేశ్వర్ సికింద్రాబాద్ 11-30, 2-30, 6-00, 9-30

మరియు సుందర్ - ఖమ్మం